


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 96 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శుక్రవారం 12 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :96 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA FRI 12 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## చంద్రబాబు పాలనపై మోదీ ప్రశంసలు..

### జగన్ విమర్శలను తిప్పికొట్టాలని ఆదేశం!

- ఏపీ, తెలంగాణ, అండమాన్ బీజేపీ ఎంపీలతో మోదీ భేటీ
- పెట్టుబడులు కూడా ఏపీ వైపు వెళుతుండటం హర్షణీయమని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ ప్రతిపక్ష పాత్ర పోషించట్లేదని అసంతృప్తి
- తెలుగు ఎంపీలు జాతీయ అంశాలపై చురుగ్గా ఉండాలని దిశానిర్దేశం

వివరాలు 2లో..

# అమరావతి క్వాంటమ్ వ్యాలీలో రూ.200 కోట్లతో గ్లోబల్ బయో ఫౌండ్రీ...

## సీఎం చంద్రబాబు కీలక సమావేశం




- అమరావతిలో గ్లోబల్ క్వాంటమ్ బయో ఫౌండ్రీ ఏర్పాటుకు ప్రతిపాదన
- నూతన ఔషధాల పరిశోధనల కోసం రూ.200 కోట్ల పెట్టుబడి
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో పరిశోధకులు, విద్యావేత్తల బృందం భేటీ
- క్వాంటమ్ వ్యాలీని ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారుస్తామన్న సీఎం
- దేశంలోనే తొలి క్వాంటం బయోమెడికల్ రీసెర్చ్ ఎకోసిస్టంగా రూపకల్పన




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, అత్యాధునిక సాంకేతిక పరిశోధనలకు కేంద్రంగా రూపుదిద్దుకుం టోంది. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న 'క్వాంటమ్ వ్యాలీ'ని వేదికగా చేసుకొని, నూతన ఔషధాలు, మెటీరి యల్ సైన్స్‌పై పరిశోధనలు చేసేందుకు 'గ్లోబల్ క్వాంట మ్ బయో ఫౌండ్రీ' ముందుకొచ్చింది. రూ. 200 కోట్ల పెట్టుబడితో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సంసి ద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం సచివా లయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పలు దేశాలకు చెందిన పరిశోధకులు, విద్యావేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో కూడిన బృందం సమావేశమై తమ ప్రతిపాదనలను వివరించింది. ఈ సందర్భంగా గ్లోబల్ క్వాంటమ్ బయో ఫౌండ్రీ ప్రతినిధులు మాట్లాడుతూ, అమరావతిలో ఏర్పాటు చేయబోయే ఈ కేంద్రం దేశంలోనే తొలి క్వాంటమ్ బయోమెడికల్ రీసెర్చ్ ఎకో సిస్టంగా నిలుస్తుందని తెలిపారు. మాలిక్యులర్ మోడలింగ్, డ్రగ్ డిస్కవరీ సిమ్యులేషన్స్, మెటీరియల్ సైన్స్ వంటి క్లిష్టమైన రంగాల్లో తమ పరిశోధనలు సాగుతాయని ముఖ్యమంత్రికి వివరించారు. ఏపీ ప్రభుత్వ విధానాలు, క్వాంటం వ్యాలీ ఏర్పాటు వంటి అంశాలు తమను ఎంతగానో ఆకర్షించాయని వారు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఆధునిక పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వైద్యారోగ్యం, ఔషధాల తయారీ వంటి రంగాల్లో

వివరాలు 2లో..

అలా అయితే వంటింటి ఆయుధాలతో

## సిద్ధంగా ఉండండి

### మహిళలకు మమతా బెనర్జీ పిలుపు



- ఎస్ఐఆర్ పేరుతో పేర్లు తొలగిస్తే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలన్న మమతా బెనర్జీ
- ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను లాక్కుంటారని హెచ్చరిక
- ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి బెదిరిస్తారన్న మమతా బెనర్జీ

వివరాలు 2లో..

## ఇస్రో దూకుడు...

### డిసెంబర్ 15న అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహ ప్రయోగం




- డిసెంబర్ 15న అమెరికా బ్లూబర్డ్-6 ఉపగ్రహ ప్రయోగం
- ఇస్రో అత్యంత శక్తిమంతమైన LVM3 రాకెట్‌తో ఈ ప్రయోగం
- బ్లూ బర్డ్-6 కమ్యూనికేషన్ శాటిలైట్ బరువు 6.5 టన్నులు
- భారత్-అమెరికా మధ్య ఇది రెండో అతిపెద్ద అంతరిక్ష సహకారం

వివరాలు 2లో..

## ఏపీ క్యాబినెట్ భేటీ... కీలక నిర్ణయాలు ఇవే!



- తాడేపల్లి వద్ద రూ.532 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం
- ప్రభుత్వ ఉద్యోగులకు రెండు విడతల కరవు భత్యం మంజూరు
- గిరిజన పాఠశాలల్లో 417 ఉపాధ్యాయ పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు గ్రీన్ సిగ్నల్
- కుప్పం చెక్‌డ్యామ్ పనులకు సవరించిన అంచనాలకు ఆమోద ముద్ర
- కాలం చెల్లిన చట్టాల స్థానంలో కొత్త జైళ్ల చట్టం బిల్లుకు ఆమోదం

వివరాలు 2లో..

## వైజాగ్‌కు గూగుల్ తెచ్చిన లోకేశ్‌ను విమర్శిస్తారా?

- సీఎం, మంత్రుల కృషిపై వైసీపీ విమర్శలు తగవన్న యార్లగడ్డ
- అమెరికాలో దిగ్గజ కంపెనీలతో లోకేశ్ సమావేశమయ్యారని వెల్లడి
- గూగుల్ డేటా సెంటర్ తెచ్చిన లోకేశ్‌ను అభినందించాలని హితవు
- ఓటమి తర్వాత నియోజకవర్గానికి వెళ్లని కొడాలి నానిపై తీవ్ర విమర్శలు
- జగన్ ఎప్పుడైనా పెట్టుబడుల కోసం తిరిగారా అని బహిరంగ సవాల్



వివరాలు 2లో..

## ఆల్ టైమ్ రికార్డ్...

### మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో దూసుకుపోతున్న ధాన్యం కొనుగోళ్లు




- డిసెంబర్ 10న ఏకంగా 1,46,607 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- డిసెంబర్ 11 నాటికి 20,64,673 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 15 రోజుల్లోనే ఎఫ్ సీఐ కి 1,71,651 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్ల్డ్ రైస్ సరఫరా

వివరాలు 2లో..

## ఆయన 'భారతరత్న'కు నిజంగా అర్హుడు

- తమిళ కవి సుబ్రహ్మణ్య భారతికి భారతరత్న ఇవ్వాలని కోరిన పవన్ కళ్యాణ్
- భారతి జయంతి సందర్భంగా సోషల్ మీడియా వేదికగా నివాళి
- ఆయన జీవితం నుంచి మూడు ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానన్న పవన్



**పెన్ పవర్ డెస్క్:**ప్రముఖ తమిళ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతికి భారతరత్న పురస్కారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. గురువారం సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో ఓ పోస్ట్ పెట్టారు. సుబ్రహ్మణ్య భారతి భారతరత్నకు అన్ని విధాలా అర్హుడని పవన్ పేర్కొన్నారు. చెన్నైలో పెరిగిన తాను, సుబ్రహ్మణ్య భారతి జీవితం నుంచి మూడు ముఖ్యమైన పాఠాలు

వివరాలు 2లో..

## అమరావతికి శాశ్వత హోదా.. పార్లమెంటులో బిల్లు పెడతాం

- ఈ పర్యాయం లేదా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు అని వెల్లడి
- సాంకేతిక కారణాలతోనే ఆలస్యం అవుతోందన్న పెమ్మసాని
- అమరావతిపై జగన్ విషం కక్కుతున్నారని మండిపాటు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి శాశ్వత హోదా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో గానీ, లేదా వచ్చే సమావేశాల్లో గానీ అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ బిల్లు ప్రవేశపెడతామని ఆయన తెలిపారు. రాజధానిని 2014 నుంచి గుర్తించాలా? లేక ఇప్పటి నుంచి గుర్తించాలా? అనే దానిపై ఉన్న సాంకేతిక కారణాల వల్లే బిల్లు ఆలస్యమవుతోందని పెమ్మసాని వివరించారు. ఈ ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని

వివరాలు 2లో..

## పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్



- జంట హత్యల కేసులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు
- మాచర్ల కోర్టులో హాజరుకావడంతో 14 రోజుల రిమాండ్
- ముందస్తు బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన సుప్రీంకోర్టు

**పెన్ పవర్ డెస్క్:**జంట హత్యల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి మాచర్ల కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారిద్దరూ గురువారం మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట లొంగిపోయారు. విచారణ అనంతరం న్యాయమూర్తి

వివరాలు 2లో..

## అరుణాచల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

### 17 మంది కార్మికులు దుర్మరణం

- 21 మంది కూలీలతో వెళుతున్న ట్రక్కు లోయలో పడిపోయిన వైనం
- ఈ ఘటనలో 17 మంది మృతి చెందినట్లు అనుమానం
- సోమవారం జరిగిన ప్రమాదం గురువారం వెలుగులోకి
- గాయపడిన ఓ కార్మికుడు సమాచారం ఇవ్వడంతో ఘటన బహిర్గతం

వివరాలు 2లో..



# మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో దూసుకుపోతున్న ధాన్యం కొనుగోళ్లు

ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం కొనుగోళ్లు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ (KMS 2025-26) సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. కేవలం ఒక్కరోజే, అంటే డిసెంబర్ 10న, ఏకంగా 1,46,607 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి పౌరసరఫరాల శాఖ ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది.డిసెంబర్ 11 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 3,24,296 మంది రైతుల నుంచి మొత్తం 20,64,673 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందుకు గాను రైతులకు ఇప్పటివరకు రూ.4,609.89 కోట్లను చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రారంభమైన కేవలం 15 రోజుల్లోనే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI)కు 1,71,651 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్డ్ రైస్ (CMR) బియ్యాన్ని పంపడం ఒక చారిత్రక రికార్డుగా పౌరసరఫరాల శాఖ పేర్కొంది.ఇటీవల కురిసిన వర్షాలు, దిత్వా తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టింది. ముఖ్యంగా కృష్ణా జిల్లాలోని 106 రైస్ మిల్లులకు ఇతర జిల్లాల నుంచి ధాన్యం తరలించేందుకు ప్రత్యేక అనుమతులు జారీ చేసింది. కొనుగోలు, రవాణా ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 32,000 లారీలు, ట్రాక్టర్లు, ప్రత్యేక రైళ్లను వినియోగిస్తున్నారు. రైతులకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పారదర్శక విధానాలతో కొనుగోళు జరుపుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మిల్లర్లపై కఠిన నిఘా ఉంచి, రోజువారీ సమీక్షలతో ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని, రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## ఎడిటర్ వ్యూ

# రెంటికి చెడ్డ రేవడిలా మమత

పశ్చిమ బెంగాల్‌లో తిరుగులేని నేతగా ఎదిగారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతాబెనర్జీ. కమ్యూనిస్టుల కంచుకోటను 15 ఏళ్లక్రితం బద్దలు కొట్టి అధికారం చేపట్టారు. వరుసగా మూడుసార్లు ఎన్నికయ్యారు2021 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఇటీవలే జరిగినట్లు అనిపిస్తోంది. వెస్ట్? బెంగాల్? శాసన సభకు ఎన్నికలు జరిగి దాదాపు ఐదేండ్లు గడిచిపోయాయి. వచ్చే ఏడాది పశ్చిమ బెంగాల్? శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. 2026 పశ్చిమ బెంగాల్ స్టేట్? ఎన్నికలు హోరాహోరీగా చాలా పెద్ద పోరాటాన్ని తలపించే విగా ఉంటాయి.గొప్ప ఫ్రెంచ్ రచయిత జీన్ అల్ఫోన్స్ కర్ ఇలా అన్నారు.. ‘ కొన్ని విషయాలు ఎంతగా మారినా మరికొన్ని విషయాలు అంతకంటే ఎక్కువగా యథాతథంగా అలాగే ఉంటాయి’. ఇది వెస్ట్? బెంగాల్ రాజకీయాలకు పూర్తిగా వర్తిస్తుంది. 2000 నుంచి తృణమూల్? కాంగ్రెస్? అధినేత్రి మమతా బెనర్జీ, బీజేపీ అధ్యక్షుడు సువేందు అధికారి, అదే కాంగ్రెస్ నాయకులు, అదే కమ్యూనిస్ట్ నాయకులు బెంగాల్ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. తృ ణమూల్? కాంగ్రెస్? చీఫ్? మమతా బెనర్జీ 2011 నుంచి పశ్చిమబెంగాల్? ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. 1977 నుంచి ఏకధాటిగా పశ్చిమ బెంగాల్?ను పాలిస్తున్న వామపక్ష ప్రభుత్వాన్ని మమతా బెనర్జీ అనూహ్యంగా ఓడించారు. ఇది ఒక సూపర్? హ్యూమన్ ? టాస్క్?. తృణ మూల్? కాంగ్రెస్? అధినాయకురాలు మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీని కూడా వెస్ట్? బెంగాల్?లో పూర్తిగా నాశనం చేసింది. 2021లో జరిగిన పశ్చిమ బెంగాల్? రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్ట్ పార్టీలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు గెలవకుండా మమతా బెనర్జీ అడ్డుకోగలిగారు. ఆమెకు ఎదురు నిలిచిన రాజకీయ శత్రువులు మొత్తం కనుమరుగై పోయారని మమతా బెనర్జీ భావిస్తున్న తరుణంలో.. అకస్మాత్తుగా వెస్ట్? బెంగాల్?లో బీజేపీ ఒక బలమైన రాజకీయ శక్తిగా మారింది. ఇప్పుడు బీజేపీ పశ్చిమ బెంగాల్‌లో ప్రధాన ప్రతిపక్షంగా మారింది. . అయితే ప్రతీ ఎన్నికల్లో మమతాబెనర్జీ పార్టీకి బెంగాల్‌లోని ముస్లింలు అండగా నిలిచారు. దీంతో మమతా కూడా సహజంగానే ఇంతకాలం వారికి అనుకూలంగా వ్యవహరించారు. అయితే ముస్లింలో మెజారిటీ ప్రజలు బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వలస వచ్చినవారే. అయినా వారిని మమతా పెంచి పోషించారు. అయితే తాజాగా ముర్షిదాబాద్‌లో తృణమూల్ ఎమ్మెల్యే హుమాయూన్ కబీర్ బాబ్రీ మసీదు నిర్మాణానికి ముందుకొచ్చి పార్టీకి సవాలు విసిరాడు. స్థానికులు భారీగా విరాళాలు, సామగ్రి సమర్పించడంతో విషయం విస్తరించింది. మమతా బెనర్జీ వెంటనే ఆయన్ను పార్టీ నుంచి తొలగించి డామేజ్ కంట్రోల్ చేస్తూ తీవ్ర చర్య తీసుకున్నారు. దీంతో హిందువుల్లో సానుభూతి పెరిగింది. బాబ్రీ కూల్చివేతకు వ్యతిరేకంగా ముస్లిం సమాజం నిరసనలకు మమతాబెనర్జీ అనుమతి ఇచ్చారు. ఇది వ్యూహాన్ని సంక్లిష్టం చేసింది. ఒకవైపు మసీదు నిర్మాణాన్ని అడ్డుకుని హిందువులకు అనుకూలంగా వ్యవరించి.. మైనారిటీలకు వ్యతిరేకమయ్యారు. ఇదే సమయంలో బాబ్రీ కూల్చివేత వ్యతిరేక ర్యాలీకి అనుమతి ఇచ్చి.. హిందువుల్లో ఉన్న సానుభూతి పోగొట్టుకున్నారు.ఎంఐఎంతోపాటు బెంగ్లాలోని మతగురువుల మద్దతులో ఎంఐఎం వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తే ముస్లిం ఓట్లు విభజనకు దారితీస్తాయని మమతా ఆందోళన చెందుతున్నారు. తాను పెంచిన నేతలు మతోన్మాద రూపం తీసుకుంటే పార్టీ ఆధిపత్యం దెబ్బతింటుంది. వచ్చే ఎన్నికల్లో ఈ సంఘటనలు ప్రభావం చూపి కూటమి అధికారాన్ని బెంగాల్‌లో ఇబ్బంది పెట్టవచ్చు.మమతా బెనర్జీ పరిస్థితి ఇప్పుడు కుడితిలో పడిన ఎలక చందంగా మారింది. పార్టీ అంతర్గత ఘర్షణలు, మత రాజకీయాల సంక్లిష్టతను తెలియజేస్తోంది. మైనారిటీ మద్దతును కాపాడుకుంటూ మెజారిటీ సానుభూతిని కోల్పోకుండా సమతుల్యత అవసరం. ఈ వివాదం తృణమూల్ భవిష్యత్ వ్యూహాలను పునఃపరిశీలించేలా చేస్తుంది.2021లో బీజేపీతో జరిగిన తీవ్ర పోరాటం తర్వాత మమతా బెనర్జీ బెంగాల్ ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రి పదవిని అధిష్టించారు. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో నాలుగు ప్రాథమిక రాజకీయ శక్తులు ఉన్నాయి. అవి మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్? కాంగ్రెస్? పార్టీ, కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, లెఫ్ట్ ఫ్రంట్. పశ్చిమ బెంగాల్?లో కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టుల లెఫ్ట్? ఫ్రంట్?లకు కచ్చితమైన చిన్న ఓటు బ్యాంకులు ఉన్నాయి. బెంగాల్‌లో బీజేపీ వేగంగా అభివృద్ధి చెందడం ప్రారంభించింది. 2021 రాష్ట్ర ఎన్నికలలో బీజేపీ 296 మంది ఎమ్మెల్యే స్థానాల్లో 77 మంది ఎమ్మెల్యేలను గెలుచుకుంది, ఇది బీజేపీకి భారీ లాభం. బీజేపీ గెలుపు కోసం కష్టపడి పనిచేస్తోంది. బహుశా బీజేపీ 2021 కంటే ఎక్కువ ఎమ్మెల్యేలను గెలుచుకునే అవకాశం ఉంది. కానీ 28% ముస్లిం జనాభా ఉన్నందున బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకోవడం కష్టం. పశ్చిమ బెంగాల్‌లో నరేంద్ర మోదీ ప్రజాదరణ గణనీయంగా పెరిగింది. తమ రాష్ట్రం అక్రమ వలసదారులతో నిండిపోయిందని బెంగాలీ హిందువులు ఆందోళన చెందుతున్నారు. బెంగాలీలు కూడా తమ సంస్కృతిని మార్చుకోవాలని, పరిశ్రమలను స్వాగతించాలని తెలుసు. బెంగాలీలలో మార్పు నెమ్మదిగా వస్తోంది. కానీ, చారిత్రాత్మకంగా బెంగాల్ కూడా కొత్త ఆలోచనలకు తెరతీసింది. బీజేపీ వంటి జాతీయ పార్టీకి ఓటు వేయాలా వద్దా అని బెంగాలీలు నిశ్శబ్దంగా అంచనా వేస్తున్నారని చెప్పవచ్చు. అస్సాంలోలాగ బెంగాల్ రాజకీయాలను విదేశీయులు నిశ్శబ్దంగా నియంత్రిస్తున్నారనే ఆందోళన కూడా ఉంది. పశ్చిమ బెంగాల్‌లోనూ మార్పు రావొచ్చు, కానీ.. నెమ్మదిగా!వెస్ట్? బెంగాల్‌లో దాదాపు 28% జనాభా కలిగిన మైనారిటీ ఓటుబ్యాంకు ఉంది. ఒకప్పుడు ఈ మైనారిటీ ఓటు బ్యాంకు కాంగ్రెస్, కమ్యూనిస్టులకు అండగా వెన్నుదన్నుగా ఉండేది. కానీ ఇప్పుడు, ముస్లిం ఓటర్లు మమతా బెనర్జీ పార్టీ తృణమూల్? కాంగ్రెస్? వైపు మారారు. ఎందుకంటే ముస్లిం మైనారిటీ ఓటర్లు ఆమెను బీజేపీని ఓడించగల రాజకీయ శక్తిగా చూస్తున్నారు. ం

# అమరావతికి శాశ్వత హోదా.. పార్లమెంటులో బిల్లు పెడతాం

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. అమరావతి బిల్లుపై వైసీపీ అధినేత జగన్ విషం కక్కుతున్నారని, ఆయనను శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు పాలన చేతకాకపోవడం వల్లే 34 వేల మంది రైతులు ఇచ్చిన భూములను సద్వినియోగం చేసుకోలేక రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని ఆరోపించారు. అమరావతిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే వేలాది మంది నిర్మాణ పనుల్లో పాలుపంచుకుంటున్నారని పెమ్మసాని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే 16 జాతీయ సంస్థలకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. త్వరలోనే హడ్కో, కాగ్, పోస్టల్ భవనం, కేంద్రీయ విద్యాలయాలు వంటివి అమరావతిలో ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల నిర్మాణానికి కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశామని ఆయన వెల్లడించారు.

## ఆయన ‘భారతరత్న’కు నిజంగా అర్హుడు

- మొదటి పేజీ తరువాయి

నేర్చుకున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. “1) మాతృభూమి పట్ల నిర్భయమైన నిబద్ధత, 2) మాతృభాషపై ప్రేమ, 3) బహుభాషా నైపుణ్యాలు, ఇతర భాషల పట్ల గౌరవం.. ఈ మూడు విషయాలు ఆయన నుంచి నేర్చుకోవాలి. ఆయన నిజంగా భారతరత్నకు అర్హుడు” అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.మరోవైపు, హరీశ్ శంకర్ డైరెక్షన్ లో పవన్ కల్యాణ్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘ఉస్తాద్ భగత్ సింగ్’ సినిమా అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం నుంచి ‘దేఖ్లేంగే సాలా’ అనే ఫస్ట్ సింగిల్‌కు సంబంధించిన ప్రోమో ఇప్పటికే అంచనాలను పెంచేసింది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాటను విశాల్ దద్లానీ ఆలపించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించగా, దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. పూర్తి పాటను డిసెంబర్ 13న విడుదల చేయనున్నారు.ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా రాజకీయాలతో బిజీగా ఉన్నప్పటికీ, పవన్ కల్యాణ్ ఈ సినిమా షూటింగ్ కోసం సమయం కేటాయించడం పట్ల గతంలో చిత్రబృందం ప్రశంసలు కురిపించింది.

# చంద్రబాబు పాలనపై మోదీ ప్రశంసలు..
## జగన్ విమర్శలను తిప్పికొట్టాలని ఆదేశం!

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం శుభపరిణామమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై తనకు మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని, పెట్టుబడులు కూడా ఏపీ వైపు వెళుతుండటం హర్షణీయమని, అది అభివృద్ధికి సూచిక అని ప్రశంసించారు. ఈరోజు ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలతో ప్రధాని అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు అరగంట పాటు ఆయన ఎంపీలతో మాట్లాడారు.ఈ సమావేశంలో ఏపీ బీజేపీ ఎంపీలకు మోదీ కీలక సూచన చేశారు. వైసీపీ అధినేత జగన్, ఆయన పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలను బీజేపీ కూడా అంతే దీటుగా తిప్పికొట్టాలని ప్రధాని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో సానుకూల వాతావరణం ఉందని, దానిని కాపాడుకోవాలని సూచించారు.అదే సమయంలో, తెలంగాణ బీజేపీ ఎంపీల పనితీరుపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ ప్రతిపక్ష పాత్రను కూడా సమర్థంగా పోషించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. “మంచి టీమ్‌ని ఏర్పాటు చేసుకుని ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి సమస్యేంటి? పార్టీ గ్రాఫ్ పెంచుకోవడానికి మంచి అవకాశం ఉన్నా ఎందుకు విఫలమవుతున్నారు?” అని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. తెలుగు రాష్ట్రాల ఎంపీలు జాతీయ అంశాలపై చురుగ్గా స్పందించాలని, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని మోదీ సూచించారు.

# వైజాగ్‌కు గూగుల్ తెచ్చిన లోకేశ్‌ను విమర్శిస్తారా?

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంటే, వైసీపీ నేతలు విమర్శలు చేయడం దారుణమని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మండిపడ్డారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “75 ఏళ్ల వయసులో చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడులు తేవాలని నిరంతరం శ్రమిస్తున్నారు. మరోవైపు మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటనలో గూగుల్, అడోబ్, ఎన్విడియా వంటి 18 ప్రపంచ దిగ్గజ కంపెనీలతో సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ‘గూగుల్ మర్చిపోదు’ అన్న సినిమా డైలాగ్‌ను నిజం చేస్తూ, రూ.15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్‌ను వైజాగ్‌కు తీసుకొచ్చిన ఘనత లోకేశ్‌ది. అలాంటి వ్యక్తిపై వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదం” అని యార్లగడ్డ అన్నారు.
గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా అమెరికా వెళ్లి ఇలాంటి కంపెనీలతో సమావేశమయ్యారా అని ఆయన ప్రశ్నించారు. “యువగళం పాదయాత్రకు ముందు లోకేశ్ వేరు, తర్వాత లోకేశ్ వేరు. ఆయనతో అరగంట మాట్లాడగలిగే నాయకులు మీ పార్టీలో ఉన్నారా? ఆలోచించుకోండి” అని హితవు పలికారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి కొడాలి నానిపై యార్లగడ్డ తీవ్ర విమర్శలు చేశారు. “గుడివాడ ప్రజలు ఓడించారనే కక్షతో ఏడాది పాటు నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడలేదు. అధికారం లేనప్పుడు ప్రజలకు సేవ చేయడమే గొప్పతనం. గతంలో మేం ఓడిపోయినా ప్రజల మధ్యే ఉన్నాం” అని గుర్తుచేశారు.
బూతులు తిట్టడం, అగౌరవంగా మాట్లాడటం మానుకుని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, కనీసం గౌరవంగా అసెంబ్లీకి రావాలని వైసీపీ నేతలకు ఆయన సూచించారు. అక్రమ కేసుల కారణంగానే తన పాస్‌పోర్ట్ సమస్య వచ్చిందని, అందుకే లోకేశ్‌తో పాటు అమెరికా పర్యటనకు వెళ్లలేకపోయానని యార్లగడ్డ ఆవేదన వ్యక్తం చేశారు.

# పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

వారికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిందితులను నెల్లూరు జిల్లా జైలుకు తరలించనున్నారు.ఈ ఏడాది మే 24న మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో టీడీపీ నేతలు జవ్విశెట్టి వెంకటేశ్వరరావు, జవ్విశెట్టి కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో పోలీసులు పిన్నెల్లి సోదరులను ఏ6, ఏ7 నిందితులుగా చేర్చారు. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి సోదరులు తొలుత హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించగా పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా వారికి చుక్కెదురైంది. వారి పిటిషన్‌ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం, రెండు వారాల్లోగా సంబంధిత కోర్టులో లొంగిపోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ గడువు ముగుస్తుండటంతో వారు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు.

# అరుణాచల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. 17 మంది కార్మికులు దుర్మరణం

అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇండో-చైనా సరిహద్దుకు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 21 మంది కార్మికులతో వెళుతున్న ఓ ట్రక్కు అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 17 మంది కార్మికులు మరణించి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. అంజావ్ జిల్లాలోని హయులియాంగ్-చగ్లాగం రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే... ఈ ప్రమాదం వాస్తవానికి సోమవారం జరగ్గా, మూడు రోజుల తర్వాత ఈరోజు వెలుగులోకి వచ్చింది. ట్రక్కుతో పాటు లోయలో పడిపోయిన వారిలో ప్రాణాలతో బయటపడిన ఓ కార్మికుడు, తీవ్ర గాయాలతో సమీపంలోని పట్టణానికి చేరుకున్నాడు. అక్కడ అధికారులకు సమాచారం అందించడంతో ఈ విషాద ఘటన గురించి బాహ్య ప్రపంచానికి తెలిసింది.ఈ విషయాన్ని అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కోజిన్ ధృవీకరించారు. ప్రమాదం జరిగిన ప్రదేశం అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి 10,000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో ఉందని ఆయన తెలిపారు. సమాచారం అందిన వెంటనే అధికారులు సహాయక చర్యలపై దృష్టి సారించారు.

# ఇస్రో దూకుడు... డిసెంబర్ 15న అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహ ప్రయోగం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) వాణిజ్య ప్రయోగాల్లో మరో కీలక మైలురాయిని అందుకోబోతోంది. అమెరికాకు చెందిన 6.5 టన్నుల బరువున్న ‘బ్లూబర్డ్-6’ కమ్యూనికేషన్స్ ఉపగ్రహాన్ని డిసెంబర్ 15న నింగిలోకి పంపనుంది. ఇస్రోకు చెందిన అత్యంత శక్తిమంతమైన లాంచ్ వెహికల్ మార్క్-3 (%వాఎవీ%3) రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని చేపట్టనున్నారు. వాణిజ్యపరంగా ప్రయోగిస్తున్న అత్యంత బరువైన ఉపగ్రహాలలో ఇది ఒకటి.అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థ ఈ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేసింది. ఈ ప్రయోగం కోసం అక్టోబర్ 19నే ఈ ఉపగ్రహం అమెరికా నుంచి భారత్‌లోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు చేరుకుంది. ఇది కక్ష్యలో అతిపెద్ద కమర్షియల్ ఫేజ్డ్ అర్రేను కలిగి ఉంటుందని, గతంలో పంపిన బ్లూబర్డ్ ఉపగ్రహాల కన్నా 10 రెట్లు అధిక డేటా సామర్థ్యంతో పనిచేస్తుందని ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ ఒక ప్రకటనలో తెలిపింది.
ఇస్రో వాణిజ్య విభాగమైన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (%చీూ×ూ%) ఈ ప్రయోగాన్ని పర్యవేక్షిస్తోంది. అంతరిక్ష రంగంలో భారత్, అమెరికా మధ్య ఇది రెండో అతిపెద్ద సహకారం. గత జూలైలో ఇస్రో, నాసా సంయుక్తంగా అభివృద్ధి చేసిన 1.5 బిలియన్ డాలర్ల నిసార్ (%చీ×ూూ=%) ఉపగ్రహాన్ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే.%వాఎవీ%3 రాకెట్ 8,000 కిలోల బరువును లో-ఎర్త్ ఆర్బిట్‌లోకి, 4,000 కిలోల బరువును జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి మోసుకెళ్లగలదు. ఇటీవలే నవంబర్ 2న 4.4 టన్నుల బరువున్న సీఎంఎస్-3 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారానే విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టారు.

# అలా అయితే వంటింటి ఆయుధాలతో సిద్ధంగా ఉండండి

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగింపునకు గురైతే, మహిళలు వంటింటి ఆయుధాలతో (కిచెన్ టూల్స్)తో సిద్ధంగా ఉండాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ అనంతరం పేర్లు తొలగింపునకు గురైతే ఊరుకునేది లేదని ఆమె అన్నారు.ఎస్ఐఆర్ పేరుతో మీ తల్లులు, సోదరీమణుల ఓట్లను లాక్కుంటారని ఆమె హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి బెదిరిస్తారని ఆమె ఆరోపించారు. జాబితాలో మీ పేరు లేకపోతే మీ వంటగదిలో వాడే వస్తువులే మీ బలమని ఆమె పేర్కొన్నారు. మహిళలు ముందుండి పోరాడతారని ఆమె అన్నారు.మహిళలు బలవంతులా, బీజేపీ బలమైన పార్టీయా చూడాలనుకుంటున్నానని ఆమె వ్యాఖ్యానించారు. తాను లౌకికవాదాన్ని నమ్ముతానని ఆమె స్పష్టం చేశారు. బెంగాల్ ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో బీజేపీ డబ్బులు పంచుతోందని, ఇతర రాష్ట్రాల నుంచి మనుషులను కూడా దింపుతోందని ఆమె విమర్శించారు.రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయులు ఎన్నడూ ప్రజలను విభజించేలా వ్యవహరించలేదని ఆమె అన్నారు. స్వాతంత్ర్యం కోసం బెంగాల్ ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారని, ఇప్పుడు భారత పౌరులుగా మనం దానిని నిరూపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఏపీ క్యాబినెట్ భేటీ... కీలక నిర్ణయాలు ఇవే!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో రహదారుల విస్తరణ, ఉద్యోగుల సంక్షేమం, విద్యా రంగం, జైళ్ల సంస్కరణలకు సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.

**మౌలిక సదుపాయాలకు పెద్దపీట**

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా జాతీయ రహదారి 16పై భారీ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తాడేపల్లి వరకు 3.8 కిలోమీటర్ల పొడవున ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎల్1 బిడ్‌ను ఆమోదించారు. ఈ ప్రాజెక్టులో ఇంటర్‌ఛేంజ్‌లు, వంతెనలు, అండర్‌పాస్‌లు కూడా భాగంగా ఉంటాయి. ఈ ప్రాజెక్టు కాంట్రాక్టు విలువ రూ.532 కోట్ల 57 లక్షలుగా నిర్ణయించారు.దీనితో పాటు, చిత్తూరు జిల్లా కుప్పంలోని పలార్ నదిపై ఉన్న చెక్‌డ్యామ్ మరమ్మతులు, పునర్నిర్మాణ పనుల కోసం సవరించిన పరిపాలనా ఆమోదాన్ని కేబినెట్ మంజూరు చేసింది. గతంలో రూ.10.24 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు వ్యయాన్ని రూ.15.96 కోట్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

**ఉద్యోగులు, విద్యారంగానికి ప్రాధాన్యం**

ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట కల్పిస్తూ రెండు విడతల కరవు భత్యం (డీఏ) మంజూరుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 3.64 శాతం చొప్పున డీఏ చెల్లించనున్నారు. మరోవైపు, గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని 417 పోస్టులను అప్‌గ్రేడ్ చేశారు. ఇందులో 227 తెలుగు, 91 హిందీ భాషా పండితుల పోస్టులతో పాటు 99 వ్యాయామ ఉపాధ్యాయుల (పీడీ) పోస్టులను స్కూల్ అసిస్టెంట్ల కేడర్‌కు ఉన్నతీకరించారు.

**చట్టాలు, బోర్డులపై కీలక నిర్ణయాలు**

బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలను రద్దు చేస్తూ జైళ్ల సంస్కరణల దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రూపొందించిన ‘మోడల్ ప్రిజన్స్ యాక్ట్ 2023’కు అనుగుణంగా ‘ది ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ యాక్ట్, 2025’ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును త్వరలో శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు.
గంజాయి వంటి నేరాలకు పాల్పడిన ఖైదీలకు సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో సంస్కరణ తీసుకురావడంపై మరింత అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతోపాటు, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు పునర్వ్యవస్థీకరణకు కూడా కేబినెట్ ఆమోదించింది. ఈ బోర్డుకు చైర్మన్‌తో పాటు నలుగురు సభ్యులను నియమించనున్నారు.

**విరూపాక్ష ఆర్గానిక్స్‌కు 100 ఎకరాల భూమి**

పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహం అందించే క్రమంలో వైజాగ్%-%చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పనులకు కేబినెట్ పూర్తి ఆమోదం తెలిపింది. ప్రముఖ సంస్థ విరూపాక్ష ఆర్గానిక్స్‌కు 100 ఎకరాల భూమి కేటాయించాలని నిర్ణయించింది. అమరావతిలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఐదు కంపెనీల ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది. రిలయన్స్ కన్స్యూమర్ యూనిట్ ఏర్పాటుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కూడా తీర్మానించింది.
రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు గవర్నర్ బంగ్లా, దర్బార్ హాల్, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణానికి సంబంధించిన బిడ్డింగ్ ప్రక్రియకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిని రాజధాని నిర్మాణంలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

# అమరావతి క్వాంటమ్ వ్యాలీలో రూ.200 కోట్లతో గ్లోబల్ బయో ఫౌండ్రీ...

- మొదటి పేజీ తరువాయి

విస్తృత పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. క్వాంటమ్ పరిశోధనల ద్వారా బయోసెన్సార్ల వంటి అప్లికేషన్లను అభివృద్ధి చేసి, వాటి ఫలాలను ప్రజా ప్రయోజనాల కోసం అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గతంలో ఐటీ, జీనోమ్ వ్యాలీ వంటివి ఎలా విజయవంతమయ్యాయో, ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ కూడా అదే స్థాయిలో నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే అమరావతిలో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రం (ఏక్యూసీసీ) కార్యకలాపాలు ప్రారంభిస్తుందని చంద్రబాబు తెలిపారు. జాతీయ క్వాంటమ్ మిషన్‌ను అం దిపుచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతోందని వివరించారు. క్వాంటమ్ బయో ఫౌండ్రీ ఏర్పాటు ఒక వినూత్న ఆలోచన అని అభినందించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, రవాణా వంటి కీలక రంగాల భాగస్వాములందరూ క్వాంటమ్ వ్యాలీ సేవలను వినియోగించుకునేలా ఒక సమగ్ర ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఐఐటీలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలకు ఇది కీలక కేంద్రంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## ఇంటి పన్నులు వసూలు ఆన్ లైన్ ద్వారా మాత్రమే చేయాలి డి డి వో:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 11ఇంటి పన్నులు స్వర్ణ పంచాయతీ ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే స్వీకరించాలని బాపట్ల డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆదేశించారుగురువారం బాపట్ల డివిజన్ పరిధిలోని అందరు డిప్యూటీ ఎంపీడీవోలు మరియు మేజర్ గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులతో బాపటడి డి ఓ కార్యాలయం నందు డిడిఓ విజయలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో డివిజన్ పరిధిలో అందరూ ఇంటి పన్నుల కలెక్షన్ ఆన్లైన్ ద్వారానే వసూలు వేగవంతం చేయాలి అని తెలియజేశారు .అలాగే గ్రామపంచాయతీలలో సొంత ఆదాయ వనరులు పెంచుకునే విధంగా కృషి చేయాలి అని తెలియజేశారు . స్వామిత్వ సర్వే ని సత్వరమే పూర్తి చేయాలని,చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ ,వేలం పాటలు, బడ్జెట్ లు తయారీ తదితర అంశాలపై సమీక్షించారు. అలాగే మార్టూరు మండలంలోని మేజర్ పంచాయతీ కార్యదర్శుల గైర్హాజర్ పై ఆగ్రహించి మెమో జారీ చేశారు.

# రైతులకు అన్నివిధాలుగా సహకారం అందించేందుకు ప్రభుత్వం కృషి

### రైతు సేవా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

చల్లపల్లి పెన్ పవర్ డిసెంబర్ 11:నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యేకూటమి ప్రభుత్వం రైతులకు అన్నివిధాలుగా సహకారం అందించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండలం లక్ష్మీ పురంలో గురువారం మధ్యాహ్నం అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. 15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.23.94లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ఎంతగానో తపిస్తున్నారనీ, ఉపాధి నిధులతో గ్రామాల్లో రహదారుల నిర్మాణం



జరుగుతున్నట్లు తెలిపారు. చల్లపల్లి మండలానికి నూతనంగా ఐదు గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలు మంజూరయ్యాయని చెప్పారు. లక్ష్మీపురంతో పాటు, పాగోలులో ఒకటి, చల్లపల్లిలో మూడు గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం ధాన్యం సేకరణ పెద్దఎత్తున చేపడుతోందనీ, నియోజకవర్గంలో ఇప్పటికే 34వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందనీ, రూ.80.65కోట్లు రైతులకు చెల్లించారనీ, చల్లపల్లి మండలంలో 7137 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ.16.91 కోట్లు రైతులకు చెల్లించినట్లు తెలిపారు. ధాన్యం సేకరించిన రోజు వ్యవధిలో డబ్బును రైతుల ఖాతాల్లో జమచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. 80శాతం రాయితీపై కిసాన్ డ్రోన్లను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. అధునాతన టెక్నాలజీని రైతులు అందిపుచ్చుకునేందుకు సీఎం ప్రోత్సహిస్తున్నారనీ, రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఎల్లవేళలా కృషిచేస్తూ, రైతుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు వివరించారుఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, పీఏసీఎస్ చైర్మన్ యార్లగడ్డ సోమశేఖర ప్రసా(లంకబాబు), ఉప సర్పంచ్ దాసరి సురేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి తోట మురళీకృష్ణ, జనసేన నాయకులు గంగిశెట్టి బాబూ రాజేంద్ర, సొసైటీ డైరెక్టర్ సూదాని పూర్ణ, నీటిసంఘం అధ్యక్షుడు గొరిపర్తి సుబ్బారావు, వ్యవసాయశాఖ ఏడీఏ శ్యామల, పీఆర్ డీఈఈ పగడాల సురేష్, ఏఈఈ బొప్పన శ్రీనివాసరావు, ఏఓ కె.మురళీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ విజయరావు, కూటమి నేతలు బోలెం సాయి, చిన్మయి, వీఏఏలు, వైద్యఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

**- టిడిపి మండల అధ్యక్షులు వాసురెడ్డి**

పెన్ పవర్,డిసెంబర్ 11, అద్దంకి : సంక్షేమ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేవూరి వాసిరెడ్డి అన్నారు.నియోజకవర్గం లోని సంతమాగు లూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలో గురువారం ఉర్దూ పాఠ శాల వీధిలో 40 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు . గత ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ ఆ వీధిలో పర్యటిస్తున్నపుడు రహదారి అధ్వాన్న స్థితిలో ఉండటం చూసి అధికారం అధికారం వచ్చిన వెంటనే సిమెంటు రోడ్లు వేయిస్తానని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో వుండటం తో గ్రామంలోని ఉర్దూ పాఠశాల వీధిని పరిగణలోకి తీసుకొని సిమెంటు రోడ్డుకు 40 లక్షల రూపాయలతో మంజూరు చేయించారు. మాట నిలబెట్టుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనారిటీ జిల్లా కార్యదర్శి బాజీ మసూద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి అంటూ సాకులు చెప్పి దాటవేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే అభివృద్ధి ధ్యేయంగా బాటలు వేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. మైనార్టీ ప్రజలను గుర్తించి, వారి ఆర్థిక తోడ్పాటుకు కృషి చేస్తున్నారని ఆయనకు ముందు రోజుల్లో కూడా రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమాలు ఎన్నో జరపాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చేవూరి వాసు రెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్నెబోయిన గురు యాదవ్, గ్రామ నాయకులు కాలే షా గారి బుజ్జి, చెన్నుపల్లి నాగూర్, మన్నేపల్లి ఖాదర్ మస్తాన్, కోష్టాల మస్తాన్ వలి, అబ్దుల్ హాఫీజ్, వయ్యకంటి దరియా వలి( హుక్కు ), వయ్యకంటి మస్తాన్ వలి, చెన్నుపల్లి ఖాదర్ మస్తాన్,ాపాల్గొన్నారు.



## 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలి



గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 11:రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కోసం 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి ఏ రత్న రాజు డిమాండ్ చేశారు. గురువారం గంగవరం లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిఆర్సి అమలులోకి వచ్చేవరకు తాత్కాలికంగా ఐ ఆర్ అలవెన్సును ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న డి ఏ బకాయిలను చెల్లించాలన్నారు. ఈ సమావేశానికి హాజరైన మరో ముఖ్య అతిథి రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల నుండి ఎంప్లాయిస్ హెల్త్ స్కీం నిమిత్తం ప్రీమియం వసూలు చేస్తున్నారని అమలు జరగడం లేదని దీంతో ఉద్యోగులు నగదు చెల్లించవలసి వస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈహెచ్ఎస్ విధివిధానాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి యోహాన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలోని క్షేత్రస్థాయి సిబ్బందికి ఇవ్వాల్సిన యూనిఫామ్ ఎలవన్స్ తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యవతి, రాఘవ, జయ కుమారి, సరోజినీ, సూర్య ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ సచివాలయాల వారీగా జరుగుతున్నసమగ్ర సర్వేకి నగర ప్రజలు తగిన సమాచారం ఇవ్వాలి.

**. కమిషనర్ పులి శ్రీనివాసులు..**



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 11.గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ సచివాలయాల వారీగా జరుగుతున్నసమగ్ర సర్వేకి నగర ప్రజలు తగిన సమాచారం అందించి సహకరించాలని, నోడల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే వేగావంతానికి పర్యవేక్షణ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం స్థానిక శ్యామల నగర్ లో వార్డ్ సచివాలయ కార్యదర్శులు చేస్తున్న సర్వేలో పాల్గొని, ఆన్ లైన్ విధానాన్నిపరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పరిధిలో చేపట్టిన బయో మెట్రిక్ ఆధరైజేషన్ సర్వే ఖచ్చితమైన వివరాలతో అప్ లోడ్ చేయాలన్నారు. ప్రతి కార్యదర్శి తమకు కేటాయించిన క్లస్టర్ లో ప్రజలకు సర్వే అంశంపై వివరించి, నిర్దేశిత ఫార్మేట్ లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కార్యదర్శులు ఐడి కార్డ్ లను తప్పనిసరిగా ధరించాలని, బృందంగా సర్వేలో పాల్గొనాలన్నారు. సర్వే పర్యవేక్షణకు విభాగాధిపతులు, డిప్యూటీ కమిషనర్లను, సీనియర్ అధికారులను కేటాయించామని, తాము కూడా క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు. వివరాలు ఆన్ లైన్ చేయడంలో సాంకేతిక సమస్యలు ఎదురైతే పిఎంయు టీంతో సంప్రదించాలని తెలిపారు. నగర ప్రజలు తమ ఇంటి వద్ద నుండే పురపాలక సేవలు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పురమిత్ర, మన మిత్ర యాప్ లను కూడ డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్గించాలన్నారు.పర్యటనలో నోడల్ అధికారి కళ్యాణరావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలి

**లోక్ సభలో పత్తి రైతుల సమస్యలను ప్రస్తావించిన టీడీపీ ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 11: నరసరావుపేట టీడీపీ ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ వల్ల పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని, సంక్షోభంలో ఉన్న పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలని టిడిపి ఫ్లోర్ లీడర్ నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు గురువారం లోక్ సభలో ప్రస్తావించారు. ఈ తుఫాన్ వల్ల సుమారు ఒక లక్ష ఎనిమిది వేల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిందని, ఒక లక్ష ఇరవై ఐదు మెట్రిక్ టన్నుల పత్తి పంట రంగు మారటం కానీ, పాడవ్వటం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు, గుంటూరు కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఎక్కువగా పంట దెబ్బతిందన్నారు. ఈ ఏడాది సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) తీసుకొచ్చిన స్లాట్ సిస్టమ్ వల్ల రైతులు పత్తిని అమ్ముకునేందుకు మరీ ఇబ్బంది పడుతున్నారని, ఈ స్లాట్ లని మరింత పెంచాలని కోరారు. పల్నాడులోని పిడుగురాళ్ల, నడికుడి, నరసరావుపేటలో ఉన్న 4 జిన్నింగ్ మిల్స్ లో 5450 క్వింటాల్ల ప్రత్తి ప్రాసెస్ చేయగల సామర్థ్యం ఉందన్నారు కాని కేవలం 3550 క్వింటాల్లను ఈ స్లాట్ సిస్టమ్ వల్ల ప్రాసెస్ చేస్తున్నాయని కేంద్రం చొరవ చూపి సమస్యను పరిష్కారం చేసి రైతులు తమ పత్తిని అమ్ముకోవడానికి వీలుగా సీసీఐ అన్ని జిన్నింగ్ మిల్లుల్లో స్లాట్లను పొడిగించాలన్నారు. అలాగే వర్షం వల్ల రంగు మారిన, తేమ ఉన్న పంటను రేటు తక్కువ అయినా కొనుగోలు చేయాలని కోరారు. సీసీఐ పత్తి తేమ విషయంలో విధించిన నిబంధనలను 18 శాతానికి సడలించాలని ఎంపీ కోరారు

## మాతృ మరణాలను నిరోధించండి

**జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 11: పల్నాడు జిల్లాలో కాన్పు, తదనంతర మాతృ మరణాలను నిరోధించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వైద్య అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి మాతృ మరణాల పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీలపై క్షేత్ర స్థాయిలో సిబ్బంది ముందుగానే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రక్తం లో హీమో గ్లోబిన్ స్థాయిలు, గర్భిణీల ఆరోగ్య, ఆదాయ స్థితి గతులను బట్టి హై రిస్క్ ప్రెగ్నెన్సీలను గుర్తించాలన్నారు. జిల్లాలో చోటు చేసుకున్న ఐదు మాతృ మరణాలపై సంబంధిత అధికారుల నుంచి వివరణ కోరారు. బాధితుల కుటుంబీకుల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో రవి, ఇండియన్ మెడికల్ అసోసియేషనన్ ప్రతినిధి గౌతమి, డీసీహెచ్ఎస్ ప్రసూన, డీఐవో రాంబాబు, డిఎల్ఓ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ గా మారిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 11బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం యాజలి జిల్లా పరిషత్ హైస్కూల్లో పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు జీవిత పాఠాలను బోధించారు. విద్యార్థుల ప్రవర్తన నియమావళిని, ఉన్నత స్థాయికి చేరడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ చే రూపొందించబడి ,భారత ప్రభుత్వ కాపీరైట్స్ డిపార్ట్మెంట్ నుండి పేటెంట్ హక్కులను పొందిన ప్రతిజ్ఞ పాఠం ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రతిజ్ఞలోని వివిధ అంశాలను విపులంగా విద్యార్థులకు వివరించి వారికి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా నేటి తరం విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని, సమాజంలో ఉన్నత స్థితికి చేరిన తర్వాత సమాజం కోసం మరల కొంత సమయాన్ని వెచ్చించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. బద్ధకం నిర్లక్ష్యం అనే రెండు ప్రధాన శత్రువులను జయిస్తే ప్రపంచంలో దేనినైనా జయించవచ్చు అని విద్యార్థులకు హితవు పలికారు నేటితరం విద్యార్థుల అభ్యున్నతికి పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనింగ్ క్లాసులు ఎంతగానో ఉపయోగపడతాయని , విద్యార్థుల్లో మంచి మార్పుల కోసం కృషి చేస్తున్న అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ ను పలువురు అభినందించారు.శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చెప్పిన జీవిత పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా ఆలకించి ఈ విషయాలను క్రమం తప్పకుండా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుగుణమణి, పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు పెనుమత్స నాగరాజు (చిన్నబాబు) పేరాల రమేష్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

## ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్11: బాపట్ల పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ లో ఆయన కలియతిరిగారు, ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం పాత బస్సు స్టాప్ కూడలికి ఆయన చేరుకుని పరిశీలించారు. ప్రయాణికులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు లేకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ నిర్మాణం జరిగి కొన్నేళ్లు గడుస్తున్నప్పటికీ సౌకర్యాలు లేని బస్సు స్టాప్ వద్ద ప్రయాణికులు అధికంగా ఉండడంపై ఆరా తీశారు. అని సౌకర్యాలతో ఉన్న బస్టాండ్ ను ప్రయాణికులు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఆర్టీసీ బస్టాండ్ ఎల్లప్పుడు పరిశుభ్రంగానే ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల బస్టాండ్ లో ఏడు ఫ్లాట్ ఫామ్ లు ఉండగా, ప్రతిరోజు 100కు పైగా బస్సులు వస్తాయని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వీరభద్రరావు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఫ్లాట్ ఫామ్ ల వద్ద కలెక్టర్ పరిశీలించారు. మరుగుదొడ్ల లోకి వెళ్లి పరిశుభ్రతను పరిశీలించారు. తక్షణమే పారిశుద్ధ్య కార్మికులను



నియమించుకోవాలని చెప్పారు. ప్రయాణికులకు తప్పనిసరిగా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సులు లోపలికి వెళ్లే మార్గం, వెలుపలకు వచ్చు మార్గాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలం, అద్దెకు ఇచ్చిన వాణిజ్య సముదాయాన్ని ఆయన పరిశీలించారు. వాటి ద్వారా అద్దెలు క్రమంగా వస్తున్నాయా లేదా అని ఆరా తీశారు.

డిపో మేనేజర్ కార్యాలయాన్ని, డ్రైవర్లు స్టాఫ్ రెస్ట్ రూమ్ లను పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడారు. ప్రయాణికులకు వీలుగా బస్సులు నడుస్తున్నాయా సకాలంలో వస్తున్నాయా సరిగా సమాధానం చెబుతున్నారా తాగునీరు అందుబాటులో ఉంటుందా అంటూ ఆరా తీశారు. అనంతరం బస్సు స్టాప్ కూడలికి చేరుకున్నారు. అక్కడ వసతి సౌకర్యాలు పరిశీలించారు. నీటి ట్యాప్ కనెక్షన్లు ఉన్నప్పటికీ తాగునీరు రాకపోవడంతో యుద్ధ ప్రాతిపదికన తాగు నీటి సౌకర్యం కొరకు ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బస్సు స్టాప్ ను ఆధునికరించాలని, ప్రయాణికులు వేచి ఉండడానికి మంచి కుర్చీలు సౌకర్యంగా ఏర్పాటు చేయాలన్నారు. బస్సు స్టాప్ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు వచ్చి శుభ్రం చేయాలన్నారు. ఇందు కొరకు డ్యూటీలు వేయాలన్నారు ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ షాలీమా, తదితరులు ఉన్నారు.


### ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగాల వైద్యాధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 11:
తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రజలకు సక్రమంగా అందించాలని కలెక్టర్ చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డులు అందించాలన్నారు. పి ఎం జి ఏ వై కార్డులను లబ్ధిదారులైన ఆయా కుటుంబాలకు అందించాలన్నారు. ప్రధానమంత్రి ఆరోగ్య కార్డుల ఈకేవైసీ జిల్లాలో 9,600 పెండింగ్ లో ఉన్నాయన్నారు. లబ్ధిదారుల ఈకేవైసీ తప్పనిసరిగా చేపట్టాలన్నారు. వైద్యశాలల్లో ఔషధాల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఔషధాల కొరకు ముందస్తు ఇండెంట్ పంపాలని సూచించారు. జిల్లాకు సరిపడా మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతం కావడంతో మొక్కలు, చెట్లు అధికంగా ఉన్నందున పాముకాటుకు గురైన వారికి తక్షణమే వైద్యం అందించేందుకు ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి వైద్యశాలలో సంబంధిత ఔషధాలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి హాని జరగకుండా వైద్యాధికారులు మంచి వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించేలా మీ సేవలు విస్తృతం కావాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశార ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపీ వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ పద్మావతి, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ డాక్టర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు కలెక్టర్‌కు సీఎం నుంచి ప్రశంసలు

### ఫైల్ క్లియరెన్స్‌లో రాష్ట్రంలో 5వ ర్యాంకు



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 11: పల్నాడు జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తక్కువ కాలంలోనే విశేష ప్రతిభ కనబర్చిన కలెక్టర్ కృతికా శుక్లా రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక గుర్తింపు లభించింది. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు మొత్తం 110 ఫైల్స్ స్వీకరించిన కలెక్టర్ అందులో 73 ఫైల్స్‌ను సమయానుకూలంగా క్లియర్ చేశారు. సగటున ఒక్కో ఫైల్‌పై మూడు గంటల లోపే నిర్ణయం తీసుకుని ముందుకు పంపడం ద్వారా పరిపాలనలో వేగం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇచ్చారు. జిల్లా పరిపాలనను వేగవంతంగా నడిపిస్తూ ప్రజా సేవలను మరింత మెరుగుపర్చిన కలెక్టర్ పనితీరును అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రవ్యాప్తంగా ఫైల్ క్లియరెన్స్ ప్రక్రియలో పల్నాడు జిల్లా కలెక్టర్‌కు 5వ ర్యాంకు ప్రకటించిన్నట్లు గురువారం నాడు ఒక ప్రగటనలో తెలిపారు. ఈ గుర్తింపు జిల్లాలో పరిపాలన వ్యవస్థకు మరింత ఉత్సాహాన్ని కలిగించడమే కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత వేగం తీసుకువస్తుందని అధికార ప్రతినిధులు తెలిపారు.

## మండల అకాడమిక్ ఫోరం సందర్శన.



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,11:స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,భట్టిప్రోలు(బి ఆర్)నందు గురువారంమండల అకాడమిక్ ఫోరం పాఠశాల తనిఖీ నిర్వహించటం జరిగింది.ఈ తనిఖీ నందు మండల విద్యాశాఖ అధికారులు పి లాజరు,ఎన్ దేవరాజ్ మరియు ఎకడమిక్ ఫోరం సభ్యులు పాల్గొనడం జరిగింది. పాఠశాల విద్యార్థుల్లో అభ్యసన స్థాయిలను, వివిధ పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె. హుస్సేన్,ఉపాధ్యాయులు ఆత్మూరి సుబ్బారావు,రమా కుమారీ,వాణిశ్రీ, మాధవి లత పాల్గొన్నారు.

# నమ్మిన ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తా

### మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్

పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 11 బాపట్ల : నమ్మిన ప్రతి ఒక్కరికి అన్నివేళలా అండగా నిలుస్తానని మాజీ శాసనమండలి సభ్యులు, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. అన్నం సతీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో సతీష్ కు అన్ని మతాల పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేకను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. వేలాది సంఖ్యలో నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాల అభిమానులు,నాయకులు అన్నం సతీష్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కేకులు కట్ చేయడంతో పాటు, నరాలశెట్టివారి పాలెం, భారతీయ జనతా పార్టీ కార్యాలయం, నల్లమోతు వారి పాలెం,యాజలి గ్రామాలలో అభిమానులు ఏర్పాటు చేసిన కేకులను కట్ చేశారు. సతీష్ ఫుడ్ పార్క్ ప్రాంగణంలో వేలాది మందికి అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి ఏర్పాటుచేసిన కేకులను కట్ చేసి పంచి పెట్టారు.కోలాహలంగా నియోజకవర్గంలో సతీష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ తన పుట్టినరోజును పురస్కరించుకొని తనపై



చూపించిన ప్రేమను రాగాలను ఎప్పటికీ మర్చిపోనని ప్రతి ఒక్కరిని పేరుపేరునా గుర్తు పెట్టుకుంటానని చెప్పారు. తన వద్ద అధికారం ఉన్న, లేకపోయినా నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు పార్టీలకు అతీతంగా నాయకులు తనను ఒక సోదరుడుగా నమ్మి ఎంతో ప్రేమను పంచుతున్నారని పేర్కొన్నారు. తనకు అధికారం ఉన్న లేకపోయినా తనను నమ్మి వచ్చినా ప్రతి ఒక్కరికి ధైర్యంగా నిలబడతానని ఏటువంటి సమస్య ఉన్న పరిష్కరించేందుకు ముందుండి నడుస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. పుట్టినరోజు సందర్భంగా వివిధ గ్రామాలలో,వార్డులలో వేడుకలు నిర్వహించిన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు పనులు వారంలోగా పూర్తి చేయాలి.. కమిషనర్ పులి శ్రీనివాసులు...



ఎన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 11.నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు పనులు వారంలోగా పూర్తి చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది మరియు సచివాలయాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల పై తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాలలో స్ట్రీట్ లైట్లు వెలగాలని, ఏర్పాటు చేసిన అన్ని పోల్స్ కు లైట్లు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన సామగ్రిని వెంటనే తీసుకొని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా స్ట్రీట్ లైట్లు అవసరమైన ప్రాంతాలను గుర్తించి, వీధి దీపాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాల్ సెంటర్, పి.జీ.ఆర్.యస్ లకు వీధి దీపాల పై అందే పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. నగరంలో పలు డివిజన్లలో అవసరమైన ప్రాంతాలలో అభివృద్ధి పనులు నిర్వహించుటకు అనుమతులు మంజూరు చేయుట జరిగిందని, సదరు అభివృద్ధి పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్లు నిర్దేశిత సమయంలోపు, నాణ్యతాప్రమాలతో పనులు పూర్తి చేసేల ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటకప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే నగరంలో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా, త్రాగు నీటి సరఫరా జరుగు సమయంలో అధికారులు క్లోరిన్ పరీక్షలు నిర్వహించి, ఫీల్డ్ విజిట్ లు చేయాలని, ఎక్కడైనా త్రాగు నీటి సరఫరాలో సమస్యలుంటే, వెంటనే సదరు సమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఇంచార్జ్ యస్.ఈ సుందర్రామి రెడ్డి, ఈ.ఈలు వేణు, కోటేశ్వర రావు, మేనేజర్ బాలాజీ బాష, డి.ఈ.ఈ లు, ఏ.ఈ లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పీ-4లో భాగంగా మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి...

పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 11.:గుంటూరు 39వ డివిజన్ గుజ్జనగుండ్ల వాటర్ ట్యాంక్ సమీపంలోని రామిశెట్టి రామారావు నగరపాలక ఉన్నత పాఠశాలలో పీ%-%4 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2047 దిశగా హెల్దీ, హ్యాపీ, వెల్దీ ఫ్యామిలీ లను సృష్టించాలనే లక్ష్యంతో రూపుదిద్దుకున్న 10 సూత్రాలలో అత్యంత కీలకమైన పీ%-%4 (పబ్లిక్%-%ప్రైవేట్%-%పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమం గుంటూరు పశ్చిమలో అత్యంత విజయవంతంగా అమలవుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. అవసరార్థులైన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా, వారికి చేయూతనందించే వారిని మార్గదర్శులుగా గుర్తించి, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అద్భుతంగా రూపొందించిందన్నారు. ఈరోజు 106 సచివాలయం ద్వారా 1900 బంగారు కుటుంబాలకు వికాస్ హాస్పిటల్స్ మార్గదర్శులుగా ముందుకు వచ్చి, పరీక్షలు, మందులు, అవసరమైతే శస్త్రచికిత్సల వరకు పూర్తి ఆరోగ్య సాయం అందించేందుకు బాధ్యత తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇప్పటికే చార్టెడ్ అకౌంటెంట్లు, పారిశ్రామికవేత్తలు, డాక్టర్లు, టీచర్లు, విద్యాసంస్థల మేనేజ్మెంట్లు వంటి అనేక విభాగాల




వారు కూడా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని సేవలు అందించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్య, ఉపాధి, మౌలిక వసతులు, మౌలిక వసతులు వంటి ప్రతి రంగంలో మరిన్ని మార్గదర్శులు సమర్థంగా భాగస్వామ్యం కావడంతో పీ%-%4 కార్యక్రమం గుంటూరు పశ్చిమలో మరింత బలపడుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సమన్వయం చేసిన నోడల్ ఆఫీసర్ కి, నాయకులకు, కార్పొరేటర్లకు, అలాగే మెడికల్ క్యాంప్‌లో చురుకుగా పాల్గొన్న వికాస్ హాస్పిటల్ సీఈఓ, డాక్టర్లు, నర్సులు, సిబ్బందికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### బాల్య వివాహాల రహిత
## జిల్లాగా ఆవిష్కృతం కావాలి..



పెన్ పవర్,గుంటూరు, డిసెంబరు 11 : గుంటూరు జిల్లా బాల్య వివాహాల రహిత జిల్లాగా ఆవిష్కృతం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలను తల్లిదండ్రులు గ్రహించాలని చెప్పారు. బాల్య వివాహాలు లేని సమాజం పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. బాల్య వివాహ ముక్త్ భారత్ (బి.వి.ఎం.బి) కార్యక్రమంపై వందరోజుల ప్రచార కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమస్య పరిష్కారానికి వాస్తవ పరిస్థితులు క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎక్కువగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలు జరుగుటకు సామాజిక, ఆర్థిక కారణాలు, స్పష్టమైన అంశాలను విశ్లేషించాలని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు నియంత్రణకు అవరోధాలుగా ఉన్న కారణాలు విశదీకరించాలని చెప్పారు. చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు విద్యావకాశాలు, ఉన్నత ఉద్యోగ అవకాశాలు వాటి ఫలితాలు వివరించాల్సిన అవసరం ఉందని వివరించారు. కిశోర బాలికలపై దృష్టి సారించాలని, మహిళ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. పాఠశాల స్థాయి నుంచి చిన్నారులకు విద్యావకాశాలు, ఉన్నత ఉద్యోగ అవకాశాలుపై కౌన్సెలింగ్ ఇవ్వాలని తద్వారా స్ఫూర్తిని నింపాలని తెలిపారు. మహిళా సాధికారతపైన స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. వంద రోజుల ప్రచార పర్వంలో షెడ్యూల్ ను పక్కాగా తయారు చేయాలని ఆదేశించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన మాట్లాడుతూ బాల్య వివాహాలు నివారణకు ప్రభుత్వం జి.ఓ నంబరు 31, 39తో ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు.ఇందులో వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞను చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, గుంటూరు నగర పాలక సంస్థ ఉప కమిషనర్ శ్రీనివాస రావు, తెనాలి మున్సిపల్ కమిషనర్ జె రామ అప్పల నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ. గాయత్రి దేవి, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

### కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాల జారీ కార్యక్రమ ఏర్పాట్లు.. ఎస్పి వకుల్ జిందల్...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 11.
ఈనెల 16వ తేదీన కానిస్టేబుల్ పోటీ పరీక్షల్లో ఎంపికైన ఉద్యోగార్థులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నీయామక పత్రాలజారీ కార్యక్రమానికి సంబంధించి 6వ ఏ పి ఎస్ పి బెటాలియన్ నందు జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో కలసి ఎస్పీ పరిశీలించారు,.క్షేత్ర స్థాయిలో పర్యటించి సభా ప్రాంగణాన్ని, సభా ప్రాంగణానికి చేరడానికి ఏర్పాటు చేసిన మార్గాలను పరిశీలించి, వీవీఐపీ, వీఐపీ మరియు సభకు హాజరయ్యే అభ్యర్థుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు చేపట్టవలసిన ప్రణాళికల గురించి చర్చించారు.అదే విధంగా సభకు హాజరయ్యేందుకు వచ్చే వీవీఐపీ, వీఐపీ మరియు అభ్యర్థుల వాహనాల పార్కింగ్ ప్రదేశాలను కూడా పరిశీలించారు.సభా ప్రాంగణం,సభ పరి సరాల ప్రాంతాలు, సభకు చేరుకునే మార్గాలు, పార్కింగ్ ప్రదేశాలు మొదలగు పలు ప్రదేశాలలో ఎటువంటి బందోబస్తును ఏర్పాటు చేయాలి?, బందోబస్తుకు ఎంతమంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కావాలి అనేది పోలీస్ అధికారులతో చర్చించారు.సభ ప్రారంభం నుండి పూర్తయ్యే వరకు చేపట్టవలసిన భద్రత మరియు బందోబస్తు ఏర్పాట్లు, చేపట్టవలసిన చర్యల గురించి కలెక్టర్ , డీఐజీ శ్రీ సత్య యేసుబాబు ,బెటాలియన్ కమాండెంట్ ఎస్పీ నగేష్ తో చర్చించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ ఏటీవీ రవికుమార్ , ఎస్బి డిఎస్పీ శ్రీనివాసులు , ఎస్బి సీఐ రాంబాబు , మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ .వెంకటేశ్వర్లు , ఇతర పోలీస్ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.

# నరసరావుపేటలో ఈ నెల 25 నుంచి 31 వరకు ఎద్దుల పందాల పోటీలు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 11 : నరసరావుపేటలోని సత్తెనపల్లి రోడ్డులో గల డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో డిసెంబర్ 25 నుంచి 31వ తేదీ వరకు ఘనంగా సంప్రదాయ ఎద్దుల పందాల పోటీలు నిర్వహించనున్నారు. సన్నాహక ఏర్పాట్లకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా పూజలు, హారతులతో కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించే ఈ ఎద్దుల పందాల పోటీలు ప్రాంత ప్రజలకు పెద్ద ఆకర్షణగా నిలుస్తాయి. ఈ ఏడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా ఎద్దుల యజమానులు, పందెం ఆడించే వారు భారీ సంఖ్యలో పాల్గొననున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎద్దుల పందాల నిర్వాహకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.



# యూనియన్ గౌరవ అధ్యక్షులుగా ఎం వెంకటేశ్వర్లు ఎన్నిక.

కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 11:ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్యాలయంలో కావలి పట్టణ యూనియన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన వారి స్థానంలో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. పారిశుద్ధ కార్మికులకు సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనె ,యూనిఫారం, బ్లౌజులు, హెల్త్ కార్డులు, ఇవ్వాలని డైలీ వేజ్ కార్మికు లకు పెరిగిన ధరలకు అనుకూలంగా డైలీ వేజ్ వర్కర్స్ కమిటీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనం రూ 597 లుగా నిర్ణయించారని కమిటీ ఏదైతే నిర్ణయించిందో ఆ మేరకు డైలీ వేజ్ వర్కర్స్ కు వేతనం అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని తక్షణమే అమలు చేయాలని మున్సిపల్ కార్మిక సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందో ళన చేపడతామని తెలిపారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో రిటైర్డ్ అయిన గతం లో కావలి నియోజకవర్గం లో సుదీర్ఘ అనుభవం కలిగిన సీని యర్ కామ్రేడ్ ఎం వెంకటేశ్వర్ల ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శి వై ఆదినా రాయణ, టి వెంకటేష్, ఆర్సి మాలకొండయ్య, పి సుబ్బరాయుడు, సుభాని, ప్రభావతి, శ్రీను, దమ్ము దర్గాబాబు, వెంకటరమణయ్య, డ్రైవర్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలలో ఎంవీఆర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 11,గంగవరం మండల కేంద్రంలోని ఎంవీఆర్ డిగ్రీకళాశాల విద్యార్థులు గురువారం విడుదలైన ఎస్వీయూ డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలలో అద్భుత ప్రతిభను కనబరచి పలమనేరు పట్టణంతో పాటు, యూనివర్శిటి నందు మొదటి స్థానంలో నిలిచారని కరెస్పాన్డెంట్ ఎంవీఆర్ రెడ్డి తెలిపారు. ఇందులో బికామ్ గ్రూపు నందు నజీరా 9.62, రమ్య 9.45,పూజిత 9.34,శిరిషా 9.33, హుజైఫా సుల్తానా 9.15, పవిత్ర 9.13,శ్రావణి 9.09,ఐమన్ ఫాతీమా 9:06,బిసిఏ నందు హిమ బిందు 9.34, లయ 9.09,బీబీఏ నందు హారతి 9.12, హరికృష్ణ 9.00,బిఎస్సీ నందు శైలజ 9.00 జిపిఏ పాయింట్లతో ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డిగ్రీకళాశాల కరస్పాండెంట్ తో బాటు ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ అభినందించారు.ఇంతటి ఘనవిజయానికి కారణమైన అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 11,:ఈనెల డిసెంబరు13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ పిలుపునిచ్చారు. పలమనేరు బార్ అసోసియేషన్ సభ్యులను మరియు పోలీస్ అధికారులకు గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజీమార్గంలో కేసులను రాజు చేయాలని కోరారు.కోర్టులో పెండింగ్లో ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసులను బ్యాంకు కేసులను పరిష్కరించ వలనని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి లిఖిత,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్.భాస్కర్,సీనియర్ న్యాయవాదులు పోలీస్ అధికారులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ



నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 11.:నెలూరు %=ుజ% బస్టాండు నందు ఈ రోజు న జోనల్ చేర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి అద్వైరయములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ ప్రశంసాపత్రం అవార్డు కలెక్టర్ హిమాన్లు శుక్ల చేతులుమీదుగా (అవార్డు) తీసుకున్నారు దేవర .రాజమ్మ

## మాటల్లో పరిష్కారం.. చేతల్లో తిరస్కారం

కావలి,: ఆద్యంతం హడావుడిగా జరిగిన రీసర్వేలో పలు తప్పిదాలు చోటు చేసుకున్నాయి. విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, భూ స్వరూపం మారిపోవడం.. యజమానుల పేర్ల నమోదులో పొరపాట్లు, భూ కొలతల్లో తేడాలు.. ఇలా ఎన్నో సమస్యలు ఉత్పన్నమవగా– పరిష్కారం దిశగా మాత్రం ఆశించిన అడుగులు పడటం లేదు. రికార్డుల్లో తప్పులు సరిచేయాలని బాధితులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇందుకు నిదర్శనం.. కలిగిరి మండలం లక్ష్మీపురానికి చెందిన మాజీ సైనికుడు బెల్లంకొండ సుబ్బానాయుడు ఉదంతం. ఈయనకు పాతికేళ్ల కిందట ప్రభుత్వం మంజూరు చేసిన భూమిని.. రీసర్వేలో కొండ పోరంబోకుగా నమోదు చేశారు. ఆ సమస్యను సరిదిద్దాలని ఎన్నిసార్లు అధికారులను కలిసినా మోక్షం కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్య హక్కు పోయిందని వాపోతున్నారు.దీనిపై సర్వే విభాగం ఏడీ రఘురామరాజు మాట్లాడుతూ... జిల్లాలో రీసర్వేకు సంబంధించి ఎలాంటి లోపాలకు తావివ్వకుండా చూస్తున్నాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. అప్పీళ్లన్నీ తహసీల్దారు స్థాయిలోనే పరిష్కరించాలి. ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆదేశిస్తున్నాం అని అన్నారఆన్లైన్ ట్రాకింగ్ లేకపోవడంతో...జిల్లాలో 737 రెవెన్యూ 329 చోట్ల రీసర్వే పూర్తయినట్లు ప్రకటించారు. ప్రస్తుత కూటమి పాలనలో తొలి విడత 35, రెండో విడత 34, మూడోసారి 33 గ్రామాల్లో రీసర్వే చేశారు. ఈ గ్రామాల్లో గ్రౌండ్ ట్రూత్(జీటీ), రికార్డుల పరిశీలన అనంతరం గ్రామసభలు సజావుగా జరగలేదు.

# ప్రభుత్వ బడుల్లో బోధనేతర పనులు తగ్గిస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యం

### జిల్లా ప్రధాన కార్యదర్శి కె కృష్ణ



గంగవరం, పెన్ పవర్ డిసెంబర్11: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందాలంటే కేవలం విద్యాబోధన మాత్రమే ఉండాలని ఉపాధ్యాయులకు బోధన అవకాశం కల్పించాలని అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన బోధన ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని అల్లూరి సీతారామరాజు జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కె కృష్ణ అన్నారు. స్థానిక ఎంపీపీ స్కూల్ క లో జరిగిన యూటిఎఫ్ నూతన మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిధి గా విచ్చేసిన కృష్ణ మాట్లాడుతూ రోజురోజుకు విద్యాశాఖలో వింత పోకడలు అవలంబిస్తున్నారని దీనివలన విద్యార్థులకు మేలు కన్నా కీడే ఎక్కువ జరుగుతుందని అన్నారు. నూతన కౌన్సిల్ సమావేశం లో భాగంగా ముందుగా ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత లక్ష్మయ్య, యుటిఎఫ్ వ్యవస్థాపకులు అమరజీవులు అప్పారి వెంకటస్వామి, రాచూరి రామిరెడ్డి, వత్సవాయి




సూర్యనారాయణ, నాగటి నారాయణ, టి జి వాషింగ్టన్ ల చిత్రపటాలకు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకటేశ్వరరావు సిహెచ్ రాంబాబు దొరల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వర్గానికి వారు నిజాయితీగా, నిస్వార్థంగా, అత్యంత క్రమశిక్షణతో చేసిన సేవలను వక్తలు కొనియాడారు. అనంతరం ఈ కౌన్సిల్ సమావేశానికి ఎన్నికల అధికారిగా విచ్చేసిన కే ఆదిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో గిరిజన సంక్షేమ పాఠశాలలో 1/3 వంతు ఉపాధ్యాయులు రాత్రి 9 గంటలకు అర్ధరాత్రి 12 గంటలకు ఉదయం 6 గంటలకు ఫేసియల్ అటెండన్స్ వేయమని ఉన్నతాధికారులు ఆదేశించడాని ఆయన తప్పు పట్టారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం మాని వాటిని ప్రక్కదారి పట్టించడం కోసం బోధనేతర పనులు అధికం చేయడం ఉపాధ్యాయులను వారి కుటుంబాలను మానసికంగా వేధించడమేనని ఈ చర్యలు గిరిజన సంక్షేమ అధికారులకు తగదని ఆయన అన్నారు.తదనంతరం మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి కె.ఆది రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు.గౌరవ అధ్యక్షులుగా పిహెచ్ రాంబాబు దొర,అధ్యక్షులుగా కారం బుజ్జి దొర సహ అధ్యక్షులుగా రాములు కొండ చిన్న వెంకటరెడ్డి, సహాధ్యక్షురాలుగా లోత రుక్మిణి దేవి,ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రామకృష్ణారెడ్డి,కోశాధికారిగా సత్య కిరణ్ రెడ్డి తో పాటుగా మరో 9 మంది మండల కార్యవర్గ సభ్యులుగా ఉపాధ్యాయులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు ఎం వెంకన్న దొర, మహిళ కన్వీనర్ కారం లక్ష్మి మరియు 120 మంది యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు


# అంబేద్కర్ భవనాల అభివృద్ధి కమిటీ ఎన్నిక.

పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు11,:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాల అభివృద్ధి నూతన కమిటీని ఎన్నిక చేసినట్లు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు,రవికుమార్ తెలిపారు. అందులో భాగంగా గురువారం గంగవరం మండలంలోని అంబేద్కర్ భవనం నందు డి.వి.మునిరత్నం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాసులు, రవికుమార్, రెడ్డప్ప, ఓబుల్ రాజు మాట్లాడుతూ..గతంలో అంబేద్కర్ భవనం కోసం ప్రభుత్వం స్థలముతో పాటు నిధులు కేటాయించి భవనం నిర్మించారన్నారు.అయితే అందులోని ఖాళీస్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించు కోవాలని ప్రయత్నం చేశారన్నారు.ఆ విషయాన్ని గమనించిన పలమనేరు,గంగవరం మండలంలోని దళిత, బహుజన నాయకులు అడ్డుపడి ఆక్రమదారుల నుండి స్థలాన్ని రక్షించాలని మండల తహసిల్దార్,పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ భవనానికి కాంపౌండ్ గోడ లేకపోవడంతో ఆస్థలంలో స్థానికంగా ఉన్న వ్యక్తులు రాత్రివేళ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సమావేశం అనంతరం అభివృద్ధి కమిటీని ఎంపిక చేశారు.ఇందులో



అధ్యక్షులుగా ఎం.శ్రీనివాసులు, కార్యదర్శి,టి. రవికుమార్, కోశాధికారి రెడ్డిప్రసాద్, ఉపాధ్యక్షులు డి.వి.మునిరత్నం, ఈశ్వర్,పాదం సుబ్రహ్మణ్యం, వేలాయుధం,సహాయ కార్యదర్శులు శివాడి గోవిందు,కత్తిశీను, టీ.మణి,అనిల్,రమేష్, బి.భాస్కర్,మోహన్ బాబు, కోఆర్డినేటర్లుగా ఆర్,రెడ్డప్ప,ఓబుల్ రాజులను ఎంపిక చేశారు.ఇకమీదట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అంబేద్కర్ భవనాలు ఏర్పాటు కోసం తమవంతు కృషిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు


## జిఎఫ్ఎల్ఎన్ 75రోజుల కార్యక్రమ అమలుపై శిక్షణ కార్యక్రమం



పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 11,:చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని జూనియర్ కళాశాల నందు జి.ఎఫ్.ఎల్.ఎన్.75 రోజుల కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించాలని మండల విద్యాశాఖా ధికారిణి లీలారాణి అన్నారు. విద్యార్థులకు లీప్అప్ లో నిర్వహించిన సర్వే ఆధారంగా స్కైమౌంటెన్ ,స్ట్రీమ్ పై విద్యార్థులనమూడు విభాగాలుగా విభజించి, విద్యాశాఖ అందజేసిన జి.ఎఫ్.ఎల్.ఎన్ రోజువారి కార్యక్రమాన్ని కాల పట్టిక ప్రకారం తప్పక ప్రతి పాఠశాల లోనూ అమలు పరిచి, ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు తెలుగు,ఆంగ్లము, గణితము నందు అక్షరాలను పలకడం, పదాలను చదవడం, వాక్యాలను చదవడం, కథలను చదవడం,అంకెలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగహారాలు,ప్రతి విద్యార్థికి వచ్చేలాగా నిపున్ భారత్,నిపున్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలు సాధించే విధంగా ఈ75 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.ఇందులో మండల విద్యాశాఖ అధికారి 2 బాలసుందరం, ఉపాధ్యాయులు మరియుసిఆర్పిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాలన ప్రజా సమస్యల పరిష్కారం వేదిక

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 11.: వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని 1వ వార్డు కట్టుబడి పాలెం లో నిర్వహించినటువంటి "ప్రశాంతమ్మ ప్రజా పాలన ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించామని, ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి వార్డుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారని, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను, స్వీకరించి ఆ అర్జీలకు సంబంధించిన విషయాలను ఆయా సంబంధిత అధికారులతో మాట్లాడి ,ఆ సమస్యలను పరిష్కరిస్తామని, ఏవైనా పెద్ద సమస్యలు ఉంటే, ఆ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని, చైర్పర్సన్ తెలియజేశారు... ప్రతి వార్డులో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందని, కాబట్టి ప్రతి వార్డులోని ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ గారు తెలియజేశారు.... ప్రతి వార్డులోని కౌన్సిలర్లు, నాయకులు, అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల యొక్క సమస్యలను,



పరిష్కరించాలని చైర్పర్సన్ తెలియజేశారు...ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ ఎరటపల్లి వెంకట శివకుమార్ రెడ్డి , 1వ వార్డు కౌన్సిలర్ కత్తి నాగరాజు, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్చార్జిలు, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

### ఏపీలో వైద్య విద్యా

# రంగాన్ని కాపాడాలి

### పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి



తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 11 ఆంధ్రప్రదేశ్లో వైద్య విద్యా రంగంలో నెలకొన్న ప్రస్తుత సంక్షోభంపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటు సమావేశాలలో బాగంగా మంగళవారం అత్యంత ముఖ్యమైన ప్రజా సమస్యలు ప్రస్తావించే అధికరణ 377 కింద రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశాన్ని ప్రస్తావించారు.ప్రజల ధనంతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యను విస్తరించాలనే సదుద్దేశంతో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేయడం జరిగింది.వీటిలో ఇప్పటికే 7 కాలేజీల నిర్మాణాలు పూర్తయ్యాయని, మరికొన్ని చివరి దశలో ఉన్నాయని ఎంపీ గుర్తు చేశారఅయితే, నిర్మాణాలు పూర్తయి సిద్ధంగా ఉన్న కాలేజీలకు కూడా అనుమతులు ఇవ్వడంలో జరుగుతున్న అనవసర జాప్యం అత్యంత దురదృష్టకరమని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ జాప్యం కారణంగా, ఈ విద్యాసంవత్సరంలో సుమారు 1000కి పైగా ఎంబీబీఎస్ సీట్లను కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతోమంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుండటంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని డాక్టర్ గురుమూర్తి తెలిపారు.ప్రైవేట్ యాజమాన్యాలు కేవలం లాభాపేక్షతో పనిచేస్తాయని, అదే జరిగితే పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల్లో ప్రజలకు వైద్య సేవలు దూరమవుతాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు. సిద్ధంగా ఉన్న ప్రభుత్వ కాలేజీలకు వెంటనే అనుమతులు మంజూరు చేసి, ఏపీలో ప్రభుత్వ వైద్య విద్యా రంగాన్ని రక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# విశాఖలో రాందేవ్ వెల్నెస్ హబ్

**విశాఖపట్టణం, డిసెంబర్ 11, పెన్ పవర్:** యోగా గురువు బాబా రామ్‌దేవ్ నేతృత్వంలోని పతంజలి గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రధాన ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. రాష్ట్రంలో దాదాపు ?118 కోట్ల పెట్టుబడితో ఒక గొప్ప వెల్నెస్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి పతంజలి గ్రూప్ ప్లాన్ చేస్తోంది. ఈ వెల్నెస్ హబ్ విశాఖపట్నం (విశాఖ) లోని యెండడా ప్రాంతంలో నిర్మించనుందని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పర్యాటక వ్యూహం కింద ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల ఆరోగ్యం, ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త చొరవ కింద పతంజలి సంస్థ తమ వెల్నెస్ హబ్ రాష్ట్రంలో మొదటి ప్రైవేట్ ప్రాజెక్ట్ అవుతుంది. ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం ఏమిటంటే ప్రజలకు ఆరోగ్యం, ఆధ్యాత్మికత రెండింటినీ కలిపి అందించడం. సహజ ప్రకృతి సౌందర్యం, బీచ్‌లకు ప్రసిద్ధి చెందిన విశాఖపట్నం వెల్నెస్ పర్యాటకానికి అనువైన ప్రదేశం అని పతంజలి భావించింది. ఈ హబ్ యోగా, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం వంటి సౌకర్యాలను అందిస్తుంది. ఈ వెల్‌నెస్ సెంటర్ చికిత్స కోసం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత, విశ్రాంతి కోసం కూడా సందర్శకులను ఆకర్షిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బాబా రామ్‌దేవ్ గతంలో రాష్ట్రంలో పర్యాటకం,వెల్నెస్ ప్రోత్సహించడం గురించి చర్చించారు. బాబా రామ్‌దేవ్ ఏపీలో పలు ప్రాంతాల సహజ సౌందర్యాన్ని ప్రశంసించారు. అంతర్జాతీయ పర్యాటక ప్రదేశాల కంటే ఈ ప్రాంతం గొప్పదని కూడా వ్యాఖ్యానించారు. స్విట్జర్లాండ్ లేదా పారిస్‌కు వెళ్లకుండా ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించాలని ఆయన పర్యాటకులను ప్రోత్సహించారు. ఏపీని ప్రధాన ప్రపంచ వెల్నెస్ గమ్యస్థానంగా తీర్చిదిద్దడానికి ఏపీ ప్రభుత్వం రాష్ట్ర తీర ప్రాంతాల్లో మరిన్ని అలాంటి కేంద్రాలను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. పతంజలి తీసుకున్న చొరవ ఏపీలో పర్యాటకాన్ని ప్రోత్సహించడమే కాకుండా కొత్త ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది. విశాఖపట్నంలోని వెల్నెస్ సెంటర్ ఆధునిక సౌకర్యాలతో పాటు సందర్శకులకు భారత పురాతన వైద్య విధానాల ప్రయోజనాలను అందిస్తుందని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది.

# సంక్రాంతి తర్వాత జిల్లాల యాత్రలు



**విజయవాడ, డిసెంబర్ 11, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కొత్త ఏడాది నుంచి యాక్టివ్ అయ్యేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఆయన జనవరి నెల సంక్రాంతి తర్వాత జిల్లాల యాత్రలు చేయాలని నిర్ణయించుకున్నారట. ఇక బెంగళూరుకు బైబై చెప్పి 2026 నుంచి ఇక విజయవాడలోని తాడేపల్లి నివాసంలో ఉండేందుకు ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది. సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటన చేపట్టాలని తొలుత ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి రోజుకు రెండు రోజుల పాటు జిల్లాల్లో పర్యటించాలని జగన్ ప్లాన్ చేసుకున్నారని సమాచారం. దీనివల్ల జిల్లా నేతలతో పాటు పార్టీ క్యాడర్ కూడా ఇక యాక్టివ్ అయ్యే అవకాశముందని భావించి తొలుత జిల్లాల టూర్ ను దాదాపు ఆరు నెలల పాటు విడతల వారీగా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిసింది.జగన్ జిల్లాల పర్యటనల్లో ప్రజా సమస్యలపై స్పందించడంతో పాటు అక్కడ నియోజకవర్గానికి చెందిన నేతలతో పాటు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కూడా పాల్గొనేలా రోడ్ మ్యాప్ రెడీ చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా కార్యకర్తల సమాశాన్ని ఒకరోజంతా కొనసాగించాలని నిర్ణయించారని తెలిసింది. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడమే కాకుండా వారితో ఒకరోజు గడిపి తాను ఉన్నానన్న ధైర్యాన్ని నింపాలన్న ప్రయత్నంలో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎన్నికలకు ఇంకా మూడేళ్లు మాత్రమే సమయం ఉన్నప్పటికీ ముందుగా స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందున ఈలోపు జిల్లాల పర్యటనలు చేసి క్యాడర్ ను ఉత్తేజ పర్చాలని జగన్ భావిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంలో జగన్ ఇక కార్యకర్తలకు, నేతలకు అందుబాటులో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారని, ఈ మేరకు ఇప్పటికే నియోజకవవర్గాల నేతలకు కూడా సమాచారం అందించారని తెలిసింది. ఇప్పటికే నియోజకవర్గాల ఇన్ ఛార్జులను మార్చిన జగన్ త్వరలోనే అన్ని నియోజకవర్గాలకు పూర్తి స్థాయి నియామకాలు చేపట్టడమే కాకుండా బూత్ లెవెల్ కమిటీల ఏర్పాటు ఎంత వరకూ వచ్చిందన్న దానిపై కూడా ఫోకస్ పెట్టనున్నట్లు తెలిసింది. కొత్త ఏడాది నుంచి జగన్ నయా ప్లాన్ తో జనం ముందుకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారు. అన్ని వర్గాలను కలుపుకుని వెళ్లేలా జగన్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ కేసులకు భయపడి బయటకు రాని నేతలు కూడా ఇక బయటకు వస్తారని పార్టీ నాయకత్వం భావిస్తుంది. రాకపోతే ప్రత్యామ్నాయ నేతలను నియమించడానికి తగిన సమయం కూడా తమకు ఉంటుందని అంటున్నారు.

# 37 మందిలో మార్పు కనిపించడం లేదా

**గుంటూరు, డిసెంబర్ 11, పెన్ పవర్: :** తెలుగుదేశం పార్టీకి చెందిన 37 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని పార్టీ అధినేత చంద్రబాబుకు నివేదిక అందింది. బ్యాక్ ఎండ్ టీం ఇచ్చిన నివేదిక మేరకు రాష్ట్రంలో 37 మంది ఎమ్మెల్యేల పనితీరు ఇప్పటి వరకూ ఏమాత్రం మెరుగుపడలేదని నివేదిక ఇచ్చింది. అయితే ఇది వారికి ఫైనల్ కాల్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినట్లు తెలిసింది. గత కొన్నాళ్లుగా అందుతున్న నివేదికలను అనుసరించి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరును మెరుగుపర్చుకోవాలని పదే పదే చెబుతున్నారు. ప్రజల్లోనే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెబుతున్నారు. అయినా పెద్దగా ఎమ్మెల్యేలు లెక్కచేయని పరిస్థితి ఉందని ఈ లెక్కలు చెబుతున్నాయి.ప్రతి నెల సాక్షాత్తూ చంద్రబాబుతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పింఛను పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొనాలని చెప్పినప్పటికీ కొందరు ఎమ్మెల్యేలు దూరంగా ఉంటున్నారు. అలాగే సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలను కూడా స్వయంగా ఎమ్మెల్యేలు చేయాలని చెప్పినా లైట్ తీసుకుంటున్నారు. అనేకసార్లు చంద్రబాబు వారికి క్లాస్ లు పీకారు. అయితే గుంపులో గోవిందా అన్నట్లుగా వారు తమను కాదులే అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు కూడా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఎమ్మెల్యేల పనితీరును మెరుగుపర్చుకోకపోవడం పై ఒక వరసగా వన్ టూ వన్ సమావేశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది.త్వరలోనే ఒక్కొక్క ఎమ్మెల్యేను పిలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వారితో మాట్లాడేందుకు సిద్ధం చేయాలని పార్టీ నేతలకు ఆదేశించినట్లు తెలిసింది. 37 మంది పనితీరు బాగాలేదంటే చిన్న విషయం కాదు. చిన్న అంకె కూడా కాదు. వారి వల్ల భవిష్యత్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటుపై పడే అవకాశం కూడా ఉందని భావించిన చంద్రబాబు నాయుడు ఇది ఫైనల్ కాల్ అని, అప్పటికీ వారు పనితీరు మార్చుకోకపోతే, వచ్చే ఎన్నికల్లో వారిని తప్పించి మరొకరిని అభ్యర్థిగా ఎంపిక చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అందుకే చివరి హెచ్చరికలతోనైనా వారు తమ వ్యాపారాలను, ఇతర వ్యవహారాలను పక్కన పెట్టి నియోజకవర్గాల్లోనే ఉండి ప్రజా సేవ చేయాలని చంద్రబాబు గట్టిగా క్లాస్ పీకుతారంటున్నారు. అప్పటికైనా మారతారా? లేదా? అన్నది చూడాలి

## మంత్రులకు క్లాస్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి మంత్రుల పనీతీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈరోజు జరిగిన హెచ్‌ఓడీల సమావేశంలో మంత్రుల పనితీరును ఆయన తప్పుపట్టారు. మరోసారి మంత్రులపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరిలోనూ చర్చనీయాంశంగా మారింది. మంత్రుల పనితీరులో ఎలాంటి మార్పు రాలేదని చంద్రబాబు అన్నారుచాలా మందికి తమ శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడంలేదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తేవడం, వినియోగించడంలో విఫలమయ్యారంటూ అసహనం వ్యక్తం చేశారు. మంత్రులు ఒక్కరోజు ఢిల్లీకి వెళ్లడంలో నష్టం లేదన్న చంద్రబాబుర ఇకనైనా మంత్రులు పనితీరు మార్చుకోవాలని, ఫైళ్ల క్లియరెన్స్ లోనూ వేగంగా స్పందించాలని చంద్రబాబు ఆదేశించా

# విశాఖ మరో గ్రేటర్ పరిధి

**విశాఖపట్టణం, డిసెంబర్ 11, పెన్ పవర్:**

విశాఖ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. జగన్ సర్కార్ విశాఖను పాలన రాజధానిగా ప్రకటించింది. కానీ ఎటువంటి అభివృద్ధి చేయలేదు. రుషికొండపై భవనాలు నిర్మించింది. కానీ అవి ఎందుకు నిర్మించిందో మాత్రం చెప్పలేదు. కూటమి ప్రభుత్వం అలా కాదు. విశాఖ నగరానికి పెద్ద ఎత్తున ఐటీ పరిశ్రమలను తెస్తోంది. మిగతా ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు అవుతున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. అనుబంధ పరిశ్రమలు సైతం పెద్ద ఎత్తున తరలివస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖ నగరాన్ని మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ తరహాలో బల్దియా చేయాలనుకుంటోంది. తాజాగా వివిధ నియోజకవర్గాల్లో ఉన్న 70 పంచాయితీలను మహా విశాఖ నగరపాలక సంస్థలు విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకుంది.విశాఖ నగర ప్రస్థానం చూస్తే మాత్రం క్రమేపి ఎదుగుతూ వస్తోంది. అయితే వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టిపెట్టారు విశాఖపట్నం పై.. అయితే అది అభివృద్ధి పరంగా రాజకీయంగా తన ముద్ర చాటుకునేందుకు విశాఖను వేదికగా చేసుకున్నారు. ఎప్పుడు హడావిడితో నడిచేది వైసిపి హయాంలో విశాఖ నగరంలో.



ప్రాంతీయ సమన్వయకర్తలతో పాటు వైసీపీ నేతల తాకిడి అధికంగా ఉండేది. దీంతో నగరవాసులు ఒక రకమైన ఆందోళన కనిపించేది. ఆ హడావిడి కి తగ్గట్టు ఎటువంటి అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు.. పైగా కొంతమంది వైసీపీ నేతలపై పెద్ద ఎత్తున భూకబ్జా ఆరోపణలు వచ్చాయి. ఆంధ్ర యూనివర్సిటీ భూముల్లో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ అప్పట్లో జరిగింది. ఈ పరిణామాల క్రమంలో విశాఖ ప్రజలు చాలా ఆందోళనకు గురయ్యారు. అభివృద్ధి జరగకపోగా నగరంలో ఈ గందరగోళ పరిస్థితులు ఏమిటి అని ఎక్కువమంది ప్రశ్నించారు.మొన్నటి ఎన్నికల్లో విశాఖలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రజల్లో ఉన్న ఆందోళన కారణం. దానిని గుర్తించింది కూటమి ప్రభుత్వం. ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా విశాఖను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం విశాఖలో ఉన్న ప్రాంతాలన్నింటినీ గ్రేటర్ పరిధిలోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఇటు భీమిలి, అటు గాజువాక, పెందుర్తి పరిధిలో ఉన్న అన్ని పంచాయితీలు గ్రేటర్లో విలీనం కానున్నాయి. ఇటీవల పంచాయతీలు చేర్పుల మార్పులకు సంబంధించి ప్రభుత్వం ఉన్న నిషేధాన్ని తొలగించింది. దీంతో టీడీపీ ఎమ్మెల్యేలు ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఇచ్చారు. పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ముందే ఈ 70 పంచాయితీలు గ్రేటర్ పరిధిలోకి రానున్నాయి. అయితే పరిస్థితి చూస్తుంటే మున్ముందు అటు విజయనగరం, ఇటు అనకాపల్లి పరిధిలో సైతం చాలా ప్రాంతాలు విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చి పరిస్థితి అయితే ఉంది. అదే జరిగితే గ్రేటర్ విశాఖ మరో బల్దియా కావడం ఖాయం.

# మళ్లీ గుడివాడ రాజకీయాల్లోకి నాని

**విజయవాడ, డిసెంబర్ 11, పెన్ పవర్:**
మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడ రాజకీయాల్లోకి మళ్లీ ఎంట్రీ ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత క్రియాశీల రాజకీయ కార్యక్రమంలో ప్రత్యక్షమయ్యారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. గతంలో కోర్టు వాయిదాలకు.. ముందస్తు బెయిల్ షరతుల్లో భాగంగా పోలీస్ స్టేషన్లలో సంతకాలు పెట్టడానికి వచ్చి వెళ్లిపోయేవారు. కానీ ఈ సారి రాజకీయ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని, గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆ తర్వాత, వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు పునాదులు వేశారని కొడాలి నాని తెలిపారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి అయ్యాయన్నారు. మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని కానీ వాటిని పూర్తి చేయలేదన్నారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి



ప్రభుత్వం చేస్తున్న కుట్రను అడ్డుకోవాలంటే మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారని కొడాలి వివరించారు. తమ ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని కొడాలి నాని ప్రకటించారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తమ సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు. కొడాలి నాని ప్రభుత్వం మారగానే తీవ్ర సమస్యలు ఎదుర్కొంటారని అనుకున్నారు. కానీ ఆయన గుడివాడకు రాకుండా ఉండటంతో పాటు గుండెనొప్పితో ఆస్పత్రిలో చేరి ఆపరేషన్ చేయించుకున్నారు.
ముంబైలో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. దీంతో ఆయన కోలుకోవడానికి సమయం పట్టింది. రెడ్ బుక్ లో మొదటి పేరు కొడాలి నానితే ఉంటుందని టీడీపీ వర్గాలు చెబుతూ ఉంటాయి. ఆయన వైసీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల పాటు విపరీతమైన భాషను ఉపయోగించేవారు. ఇప్పుడు ఆయన పూర్తిగా ఆరోగ్యంగా ఉండటంతో..టీడీపీ క్యాడర్ కూడా రెడ్ బుక్ మళ్లీ రెడీ అవుతుందని నమ్ముతున్నారు .

# తిరుమలలో మరో భారీ స్కాం



**తిరుమల, డిసెంబర్ 11, పెన్ పవర్:**
కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రం.. భక్తిభావానికి, పవిత్రతకు నిలువుటద్దం. కానీ, ఇటీవల వరుసగా వెలుగుచూస్తున్న కుంభకోణాలు శ్రీవారి సన్నిధిలో అపవిత్రతను, అక్రమాలను కళ్లకు కడుతున్నాయి. లడ్డూ ప్రసాద తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారం దేశవ్యాప్తంగా పెను దుమారం రేపిన సంగతి మరువక ముందే, ఇప్పుడు మరో భారీ మోసం బయటపడటం భక్తులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దాతలు, విశిష్ట వ్యక్తులకు బహూకరించే పట్టు శాలువాల కొనుగోలులో పదేళ్లుగా సాగుతున్న అక్రమాలు టీటీడీ పాలనా వ్యవస్థలోని డొల్లతనాన్ని బయటపెట్టాయి. పట్టు పేరుతో పాలిస్టర్ వస్త్రాలను అంటగడుతూ సాగిన ఈ దందా.. తిరుమలలో వేళ్ళూనుకున్న అవినీతికి నిదర్శనంగా నిలుస్తోంది. శ్రీవారి దర్శనానికి వచ్చే ప్రముఖులకు, ఆలయానికి విరాళాలు అందించే దాతలకు రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి పట్టు శాలువాతో సత్కరించడం తిరుమలలో సంప్రదాయం. ఈ క్రతువులో వాడే శాలువా సాక్షాత్తు శ్రీవారి ఆశీస్సుగా భావిస్తారు. నిబంధనల ప్రకారం, ఈ శాలువాలు స్వచ్ఛమైన మల్బరీ పట్టుతో, నిర్దేశిత బరువు, కొలతలతో ఉండాలి. వాటిపై 'ఓం నమో వేంకటేశాయ' అనే అక్షరాలతో పాటు శంకు, చక్ర నామాలు ఉండాలి. అయితే, ఇటీవల టీటీడీ బోర్డు ఛైర్మన్ బి.ఆర్. నాయుడు ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీల్లోగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2015 నుంచి టెండర్ దక్కించుకుని శాలువాలు సరఫరా చేస్తున్న నగరికి చెందిన 'వీఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్' అనే సంస్థ, పదేళ్లుగా టీటీడీని, భక్తులను మోసం చేస్తోందని తేలింది. స్వచ్ఛమైన పట్టుకు బదులుగా 100 శాతం పాలిస్టర్ దారంతో తయారైన నాసిరకం శాలువాలను ఆ సంస్థ సరఫరా చేస్తోంది. ఈ కుంభకోణంలో ఆర్థిక అవకతవకలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బయట మార్కెట్లో కేవలం రూ. 350 నుంచి రూ. 400 విలువ చేసే పాలిస్టర్ శాలువాలను, సదరు సంస్థ టీటీడీకి ఏకంగా రూ. 1,389 లకు విక్రయిస్తోంది. అంటే ఒక్కో శాలువాపై దాదాపు రూ. 1000కి పైగా అదనంగా వసూలు చేస్తూ, ఏటా కోట్ల రూపాయల ధనాన్ని కొల్లగొట్టింది. పదేళ్ల కాలంలో లక్షలాది శాలువాలు కొనుగోలు చేసిన టీటీడీ, ఈ మోసం కారణంగా ఎంత భారీ మొత్తంలో నష్టపోయిందో ఊహించవచ్చు. ఇది కేవలం వ్యాపార మోసం కాదు, దేవుడి సొమ్మును అప్పనంగా దోచుకోవడమే. ఈ కుంభకోణం కేవలం ఒక కాంట్రాక్టర్ చేసిన మోసం మాత్రమే కాదు, టీటీడీ అధికారుల నిర్లక్ష్యానికి, పర్యవేక్షణా లోపానికి అద్దం పడుతోంది. ఒక పట్టు వస్త్రాన్ని చేతితో తాకితే అది పాలిస్టరా లేదా అసలైన పట్టా అనేది సాధారణ నేత కార్మికుడికి కూడా అర్థమవుతుంది. అలాంటిది, పదేళ్లుగా టీటీడీ అధికారులు, సిబ్బంది ఈ వ్యత్యాసాన్ని ఎందుకు గుర్తించలేకపోయారు? గతంలో కాంచీపురంలోని ల్యాబ్‌లో జరిగిన పరీక్షల్లో ఈ శాలువాలు నాణ్యమైనవేనని రిపోర్టులు వచ్చాయి. కానీ, ఇప్పుడు బెంగళూరు, ధర్మవరం సెంట్రల్ సిల్క్ బోర్డ్ ల్యాబ్‌లలో పరీక్షిస్తే అవి పాలిస్టర్ అని తేలింది. దీన్ని బట్టి, గతంలో ల్యాబ్ టెస్టుల సమయంలో నమూనాలను మార్చేశారా? లేక ల్యాబ్ అధికారులతోనే కుమ్మక్కయ్యారా? అనే అనుమానాలు బలపడుతున్నాయి. తిరుమలలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు సాధారణ భక్తుల్లో అభద్రతా భావాన్ని కలిగిస్తున్నాయి. పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యిని వాడారన్న ఆరోపణలు హిందూ సమాజాన్ని కుదిపేసాయి. శ్రీవారి హుండీని లెక్కించే పరకామణిలో సిబ్బందే డబ్బులు చోరీ చేస్తూ పట్టుబడటం భద్రతా వైఫల్యాన్ని ఎత్తిచూపింది. ఇప్పుడు దాతలను గౌరవించే శాలువాల విషయంలోనూ మోసం జరగడం వ్యవస్థలో లోతుగా పాతుకుపోయిన అవినీతిని సూచిస్తోంది. ఈ వరుస ఘటనలు చూస్తుంటే.. తిరుమల పాలనా యంత్రాంగం పవిత్రత కంటే వ్యాపారానికి, అవినీతికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రస్తుత టీటీడీ పాలకమండలి, ఏసీబీ విచారణకు కోరడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే, ఇది కేవలం విచారణకే పరిమితం కాకూడదు. పదేళ్లుగా సాగిన ఈ దందా వెనుక ఉన్న కాంట్రాక్టర్లతో పాటు, వారికి సహకరించిన అధికారులను, సిబ్బందిని గుర్తించి కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. శ్రీవారి ఆలయం కేవలం ఒక ఆదాయ వనరు కాదు, కోట్లాది మంది భావోద్వేగాలకు, విశ్వాసానికి సంబంధించిన కేంద్రం. పరిపాలనలో పారదర్శకత, కొనుగోళ్లలో జవాబుదారీతనం ఉంటేనే తిరుమల పవిత్రత పరిరక్షించబడుతుంది. లేదంటే, ఇలాంటి కుంభకోణాలు పునరావృతమై, కలియుగ దైవం సన్నిధిపై భక్తులకు ఉన్న అచంచల విశ్వాసం సడలే ప్రమాదం ఉంది. తక్షణమే టీటీడీలో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 2025లో టాప్ బ్యాటర్ ఎవరు..? విండీస్ క్రికెటర్, టీమిండియా కెప్టెన్ మధ్య పోటా పోటీ..



**హైదరాబాద్ పెన్ పవర్:** 2025 లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్ల మధ్య పోటీ జరుగుతుంది. ఈ ఏడాది టాప్ రన్ స్కోరర్ గా నిలిచేందుకు ప్రధానంగా ఇద్దరి మధ్యే పోటీ ఉంది. వారిలో ఒకరు టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభమా గిల్ కాగా.. వెస్టిండీస్ వికెట్ కీపర్ బ్యాటర్ షై హెూప్. ఈ ఏడాది వీరిద్దరూ అంతర్జాతీయ క్రికెట్ లో పరుగుల వరద పారించారు. 2025 ముగియడానికి మరో 20 రోజుల సమయం ఉన్నందున వీరిద్దరిలో టాప్ రన్ స్కోరర్ ఎవరవుతారనే ఆసక్తి నెలకొంది. మూడు ఫార్మాట్ లలో నిలకడగా ఆడుతున్న గిల్, హెూప్ ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్ లో ఎన్ని పరుగులు చేశారో ఇప్పుడు చూద్దాం..

వెస్టిండీస్ వికెట్ కీపర్ హెూప్ ప్రస్తుతం టాప్ రన్ స్కోరర్ గా కొనసాగుతున్నాడు. 2025లో మూడు ఫార్మాట్ లలో కలిపి హెూప్ ఆడిన 41 మ్యాచ్‌ల్లో 47 ఇన్నింగ్స్‌ల్లో 1749 పరుగులు సాధించాడు. 15 వన్డేల్లో 670 పరుగులు, 7 టెస్టుల్లో 13 ఇన్నింగ్స్‌ల్లో 523 పరుగులు, 19 టీ20 మ్యాచ్‌ల్లో 556 పరుగులు హెూప్ ఖాతాలో ఉన్నాయి. మరోవైపు గిల్ మూడు ఫార్మాట్ లవ్ కలిపి 33 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 40 ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 1736 పరుగులు సాధించాడు. 1736 పరుగులు చేసి రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. గిల్ తొమ్మిది టెస్టుల్లో 983 పరుగులు, 11 వన్డేల్లో 490 పరుగులు.. 13 టీ20 మ్యాచ్‌ల్లో 263 పరుగులు చేసి రెండో స్థానంలో ఉన్నాడు. హెూప్, గిల్ మధ్య కేవలం 13 పరుగుల తేడా మాత్రమే ఉంది. ప్రస్తుతం హెూప్ న్యూజిలాండ్ తో మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో ఆడుతున్నాడు. రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్ లో 48 పరుగులు చేసిన ఏ విండీస్ వికెట్ కీపర్.. ఈ ఏడాది ఈ టెస్ట్ రెండో ఇన్నింగ్స్ తో పాటు.. మూడో టెస్ట్ ఆడాల్సి ఉంది. మరోవైపు గిల్ సౌతాఫ్రికాతో మరో నాలుగు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఇద్దరు దగ్గరగా ఉండడంతో ఈ ఏడాది టాప్ స్కోరర్ ఎవరు నిలుస్తారో ఆసక్తికరంగా మారింది. గురువారం (డిసెంబర్ 11) సౌతాఫ్రికాతో గిల్ రెండో టీ20 మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ లో 14 పరుగులు చేస్తే హెూప్ ను వెనక్కి నెడతాడు.

హెూప్, గిల్ తర్వాత 1585 పరుగులతో జింబాబ్వే క్రికెటర్ బ్రియాన్ బెన్నెట్ మూడో స్థానంలో ఉన్నాడు. అఘా సల్మాన్ (1569), జో రూట్ (1540) వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. టీమిండియా నుంచి కేఎల్ రాహుల్ 1180 పరుగులతో ఈ ఏ ఏడాది అత్యధిక పరుగులు చేసిన టాప్-10 క్రికెటర్ల లిస్ట్ లో ఉన్నాడు.

# బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్.. ఏ ప్లస్ నుంచి ఏ కేటగిరికి పడిపోయిన కోహ్లీ, రోహిత్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ లో ఏ కేటగిరికి పడిపోనున్నారు. డిసెంబర్ 22న జరిగే %దీజజ×% అపెక్స్ కౌన్సిల్ వార్షిక సర్వసభ్య సమావేశంలో సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ రిలీజ్ కానుంది. అక్టోబర్ 1, 2024 నుండి సెప్టెంబర్ 30, 2025 వరకు భారత క్రికెటర్ల ప్రదర్శన బట్టి కేతగిరీలు ఎంపిక చేయనున్నారు. ఈ కాంట్రాక్ట్ లో భాగంగా కోహ్లీ, రోహిత్ ఏ ప్లస్ కేటగిరి నుంచి ఏ కేటగిరికి పడిపోనున్నట్టు సమాచారం. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. కోహ్లీ, రోహిత్ శర్మ ప్రస్తుతం ఒకే ఫార్మాట్ ఆడుతున్నారు.ఏ ప్లస్ కేటగిరిలో స్థానం సంపాదించాలంటే టెస్ట్ క్రికెట్ ఖచ్చితంగా ఆడాలి. కానీ రోహిత్, విరాట్ మాత్రం వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్నారు. దీంతో వీరికి డిమోషన్ తప్పేలా లేదు. చివరిసారిగా బీసీసీఐ ప్రకటించిన సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ లో కోహ్లీ, రోహిత్ ఏ ప్లస్ కేటగిరిలో ఉన్నారు. అప్పటికీ వీరిద్దరూ టెస్ట్ క్రికెట్ లో కొనసాగుతుండడంతో ఏ ప్లస్ కేటగిరిలో కొనసాగారు. ప్రస్తుతం వీరు వన్డే క్రికెట్ లో సూపర్ ఫామ్ లో ఉన్నా ఫలితం ఒకే ఫార్మాట్ ఆడడం వీరికి మైనస్ గా మారింది. టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత రోహిత్, కోహ్లీ ఇద్దరూ కూడా నెక్స్ట్ లెవల్ ఫామ్ లో ఉన్నారు. ఆస్ట్రేలియా సిరీస్ లో రోహిత్ శర్మ టాప్ స్కోరర్ గా నిలిచి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకుంటే.. ఇటీవలే సౌతాఫ్రికాతో జరిగిన మూడు వినడేలా సిరీస్ విరాట్ కోహ్లీ అత్యధిక పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచాడు. ఏ ప్లస్ కేటగిరి విషయానికి వస్తే టీమిండియా టెస్ట్, వన్డే కెప్టెన్ శుభమాన్ గిల్ తొలిసారి ఏ ప్లస్ కేటగిరిలో చోటు సంపాదించనున్నాడు. ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాతో పాటు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఏ ప్లస్ కేటగిరిలో స్థానం దక్కనున్నట్టు సమాచారం. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టుకు ఎంపికైన క్రికెటర్ల వార్షిత వేతనం విషయానికొస్తే.. A గ్రేడ్ క్రికెటర్లకు రూ.7 కోట్ల శాలరీ, గ్రేడ్ A కు ఎంపికైన క్రికెటర్లకు 5 కోట్లు, గ్రేడ్ B' కి ఎంపికైన క్రికెటర్లకు 3 కోట్లు, గ్రేడ్ 'C' కి ఎంపికైన క్రికెటర్లకు కోటి రూపాయల వార్షిక వేతనం అందుతుంది. కాంట్రాక్టుకు అర్హత సాధించాలంటే ఒక సంవత్సరంలో కనీసం మూడు టెస్ట్ మ్యాచులు, 8 వన్డేలు, 10 టీ20 మ్యాచులు ఆడాల్సి ఉంటుంది.

# అయ్యర్‌దే మొత్తం బాధ్యత.. వేలానికి పంజాబ్ కెప్టెన్.. మినీ ఆక్షన్‌కు రికీ పాంటింగ్ దూరం








**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ వేలం మరో ఐదు రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ మెగా లీగ్ మినీ ఆక్షన్ మంగళవారం (డిసెంబర్ 16) అబుదాబిలోని ఎతిహాద్ అరీనాలో జరగనుంది. 350 మంది ఆటగాళ్ల జాబితాను మంగళవారం (డిసెంబర్ 9) బీసీసీఐ ప్రకటించింది. వేలానికి ముందు దాదాపు అన్ని జట్లు తమ ప్రధాన ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ 2026 వేలం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుందని బీసీసీఐ మంగళవారం (డిసెంబర్ 9) తెలిపింది. మినీ ఆక్షన్ కు పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ హాజరు కానున్నాడు. పంజాబ్ ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ లేపకపోవడమే ఇందుకు కారణం. ఐపీఎల్ 2026 వేలంలో పంజాబ్ కింగ్స్ జట్టుకు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ముందుండి నడిపించనున్నాడు. ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ లేకపోవడంతో తమ దగ్గర ఉన్న డబ్బుతో తమ జట్టుకు అవసరమైన ప్లేయర్ ను ఎంచుకుంటాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న యాషెస్ సిరీస్ లో పాంటింగ్ కామెంట్రీ చేస్తున్నాడు. ఛానల్ సెవెన్ నెట్‌వర్క్‌తో కామెంటరీ జట్టులో భాగంగా ఒప్పందం కుదుర్చుకున్నాడు. పాంటింగ్ లేకపోయినా ఆ బాధ్యతలను శ్రేయాస్ అయ్యర్ చేపట్టనున్నాడు. పంజాబ్ కింగ్స్ రెండు విదేశీ ప్లేయర్లతో సహా.. నాలుగు స్లాట్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి.పంజాబ్ కింగ్స్ తమ విదేశీ రిక్రూట్‌మెంట్లలో ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్, కైల్ జామిసన్‌లను రిలీజ్ చేసింది. అందుబాటులో ఉన్న రూ. 11.50 కోట్లతో తమ 25 మంది సభ్యుల జట్టును నిర్మించుకోనుంది. కింగ్స్ వారి బ్యాకప్ ఇండియన్ స్పిన్నర్, ఓవర్సీస్ టాప్-ఆర్డర్ బ్యాటర్ కమ్ ఆల్ రౌండర్, ఓవర్సీస్ పేసర్ ను టార్గెట్ చేస్తున్నారు. పాంటింగ్ తో జట్టులోకి చేరిన శ్రేయాస్ అయ్యర్ ఐపీఎల్ 2025 సీజన్ లో పంజాబ్ కింగ్స్ ను 11 ఏళ్ళ తర్వాత తొలిసారి ఫైనల్ కు చేర్చాడు. కెప్టెన్ గానే కాకుండా బ్యాటర్ గాను అద్భుతంగా రాణించాడు. 50 యావరేజ్ తో 604 పరుగులు సాధించడంతో పాటు 175 స్ట్రైక్ రేట్ తో దుమ్ములేపాడు.

# తమన్నాకు కూడా తప్పలేదుగా..







ప్రముఖ హీరోయిన్, మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా గురించి అందరికీ తెలిసిందే. కొన్నేళ్లుగా సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్న అమ్మడు.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. నార్త్ టు సౌత్ స్పెషల్ ఫ్యాన్ బేస్ ను కూడా క్రియేట్ చేసుకున్నారు. సినిమాలు, వెబ్ సిరీసులు, స్పెషల్ సాంగ్స్ తో బిజీ బిజీగా గడుపుతున్నారు. అయితే రీసెంట్ గా తమన్నా ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అందులో బికినీ వేసుకుని కనిపించింది అమ్మడు! దీంతో అవి క్షణాల్లో ట్రెండింగ్ లోకి వచ్చాయి. కొందరు నెటిజన్లు సూపర్ పిక్స్ అంటూ కామెంట్లు పెట్టగా.. మరికొందరు మాత్రం ఫోటోలు కాస్త అభ్యంతరకరంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఇంకొందరు అసలు తమన్నావే కాదని అనుమానించారు. ఎందుకంటే అవి అమ్మడి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో ఎక్కడా కనిపించలేదు. మూవీలోని స్టిల్స్ కూడా కాదు. తీరా చూస్తే.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా క్రియేట్ చేసినవని అర్థమైంది. %ూ×% ఇమేజ్ల నరేషన్ సాఫ్ట్‌వేర్ ను ఉపయోగించిన క్రియేట్ చేశారని క్లారిటీ వచ్చింది.

దీంతో ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇలా చేయడం కరెక్ట్ కాదని అనేక మంది అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే పలువురు హీరోయిన్లు.. ఏఐ టెక్నాలజీకి బలైన విషయం తెలిసిందే. ఇప్పుడు తమన్నాకు కూడా ఆ బాధ తప్పలేదని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక తమన్నా సినీ కెరీర్ విషయానికొస్తే.. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రముఖ సినీ దిగ్గజం వి. శాంతారామ్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న సినిమాలో తమన్నా.. అలనాటి నటి జయశ్రీ పాత్రలో నటిస్తున్నారు. దాంతోపాటు హారర్ థ్రిల్లర్ ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్ మూవీలో మిల్కీ బ్యూటీ యాక్ట్ చేస్తున్నారు. అదే సమయంలో బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ తో కలిసి తమన్నా రేంజర్ మూవీలో నటిస్తున్నారు. బోలే చూడియాన్ మూవీలో కూడా యాక్ట్ చేస్తున్నారు. అదే సమయంలో అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్న డేరింగ్ పార్ట్ నర్స్ వెబ్ సిరీస్ కూడా చేస్తున్నారు. మరి అప్ కమింగ్ ప్రాజెక్టులతో తమన్నా భాటియా ఎలాంటి హిట్స్ అందుకుంటారో.. ఎంతలా మెప్పిస్తారో వేచి చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com